ప్రజాశక్తి

బుధవారం 9 ఏప్రిల్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

విశ్వనాథ్ ముట్టా ఉచ్చు

- స్విమ్మింగ్‌పూల్‌లో బాలుడు మృతితో ఉలికిపాటు
- స్పోర్ట్స్ క్లబ్ నిర్వహణ లోపాలపై ప్రభుత్వం ఆరా
- డిప్యూటీ కలెక్టర్‌తో విచారణకు ఆదేశం
- పిపిపి పేర విశాఖ పోర్టు అగ్రిమెంట్‌పైనా సమీక్ష
- పత్తాలేకుండా పోయిన యజమాని

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ పోర్టు కళావాణి ఆడిటోరియం ఆవరణలోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లోని ఆక్వా వరల్డ్ పార్కులోకి వెళ్లి చనిపోయిన బాలుని ఉదంతం విశాఖలో మంగళవారం తీవ్ర చర్చకు దారితీసింది. అధికార యంత్రాంగాన్ని ఉలికిపాటుకు గురిచేసింది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. తాజా ఘటనతో విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లోని నిర్వహణా లోపాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి.

అసలేం జరిగిందంటే...

నగరంలోని మురళీనగర్‌కు చెందిన గంగాధర్, కల్పన కుమారుడు రిషి (8) సోమవారం సాయంత్రం తల్లి కల్పన, మేనత్త పిల్లలతో కలిసి విశ్వనాథ్ పోర్టు స్టేడియంలోని ఆక్వా వరల్డ్ పార్కులోకి ఆడుకోడానికి వెళ్లారు. పెద్దలకు లోపలకు ప్రవేశం లేదు. పిల్లలతో ఉన్నవారంతా బయటే ఉన్నారు. స్విమ్మింగ్ పూల్‌లో ఆడుకుంటూ రిషి స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో రిషితో పాటు ఉన్న మేనత్త పిల్లలు బయటకొచ్చి సమాచారం ఇవ్వగానే వారంతా అప్రమత్తమయ్యారు. అపస్మారక స్థితిలో ఉన్న రిషిని ఎన్ఆర్ఐ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై నగరంలో తీవ్ర సంచలనం రేకెత్తించింది. ఒక వ్యక్తికి పోర్టు యాజమాన్యం పిపిపిలో అగ్రిమెంట్ చేసిన తర్వాత అంతా వ్యాపారమయంగా సదరు వ్యక్తి మార్చేశారన్న ఆరోపణలు నిత్యం వినిపిస్తున్నా పోర్టు యాజమాన్యం తీసుకున్న చర్యలేమీ లేవంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. బాలుడి మృతిపై కుటుంబ సభ్యులంతా మంగళవారం ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో పోర్టు ఆడిటోరియంలోని ఖాళీ స్థలాలను లీజుకు తీసుకుని 'వాటర్‌వరల్డ్' నిర్వహిస్తున్న విశ్వనాథన్ (స్పోర్ట్స్ క్లబ్ యజమాని) అందుబాటులో లేకుండా పరారయ్యారు. ఈ ఘటనపై సిబిఐ విచారణ చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు బాలుడు బంధువులను పరామర్శిస్తూ డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి

గురువారం 13 మార్చి 2025

8 పేజీలు

వ్యాపారమే పరమావధిగా..!

ప్రజాశక్తిలో మార్చి 13వ తేదీన ప్రచురితమైన కథనం

ముందే హెచ్చరించిన ప్రజాశక్తి... ఎట్టకేలకు కదిలిన అధికారులు....

బాలుడు మృతి ఘటనతో వైజాగ్ పోర్టు వర్గాల్లో ఆందోళన మొదలైంది. ప్రజాశక్తి దినపత్రికలో 'వ్యాపారమే పరమావధిగా..!' శీర్షికన పోర్టు యాజమాన్యం విశ్వనాథ్‌తో లీజు వ్యవహారం చేపట్టిన విషయంపై మార్చి 13న ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైంది. పోర్టు ట్రస్ట్ ఆస్తి అయిన పోర్టు కళావాణి (ఆడిటోరియం)లో పలు ఖాళీ స్థలాలను వ్యాపారానికి

మిగతా 2లో..

16న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 16వ తేదీన చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.నారాయణమూర్తి తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సర్వసభ్య సమావేశం 16వ తేదీ ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సభ్యులు, అధికారులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపిపిలు, అధికారులు సమావేశాలకు హాజరుకావాలని కోరారు.

ఆస్తి పన్ను చెల్లింపుతో 5 శాతం రాయితీ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను, ఖాళీ జాగా పన్నులను ఈ నెల 30వ తేదీలోగా చెల్లించి 5 శాతం రాయితీ పొందవచ్చునని విశాఖ జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్‌ఛార్జి కమిషనర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ మంగళవారం తెలిపారు. ఆస్తి పన్నుల చెల్లింపునకు సంబంధించి ప్రజల సౌకర్యార్థం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సౌకర్యం కేంద్రం, అన్ని జోనల్ కార్యాలయాల్లో సౌకర్యం కేంద్రాలు ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు పని చేస్తాయని తెలిపారు. ఆదివారం, సెలవు దినాల్లో కూడా ఈ కేంద్రాలు పనిచేస్తాయని పేర్కొన్నారు. నగర ప్రజలు దగ్గరలోని సౌకర్యం కేంద్రాల్లో ఆస్తి పన్ను బకాయిలు చెల్లించి, నగర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

30లోగా ఈకెవైసి చేయించుకోవాలి : జెసి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం జిల్లాలో రైస్ కార్డుదారులలో ఇంతవరకూ ఈకెవైసి చేయించుకోని వారు ఈ నెల 30వ తేదీలోగా చేయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్‌అశోక్ కోరారు. జిల్లాలో మొత్తం 15,91,448 రైస్ కార్డు సభ్యులకుగాను 14,56,879 సభ్యులకు ఈకెవైసి పూర్తికాగా, సుమారు 1,09,273 సభ్యులకు ఈకెవైసి ప్రక్రియ పుర్తికాలేదని తెలిపారు. కార్డులోని ఈకెవైసి నమోదు కాని 6 నుంచి 60 సంవత్సరాల లోపు వయసు గల సభ్యులు తప్పనిసరిగా ఎండియు ఆపరేటర్, రేషన్ డిపో డీలర్ వద్ద కానీ నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈకెవైసి కాని సభ్యుల వివరాలు తెలుసుకునేందుకు సచివాలయం విఆర్ఒ, పిఎఫ్ షాపు డీలర్లు, ఎండియు ఆపరేటర్లను సంప్రదించాలని సూచించారు. ఈకెవైసి పూర్తికానిచో సబ్సిడీపై ప్రభావం చూపుతుందని తెలిపారు.

ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం

▶ వార్త మెయిన్ 3లో..

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

వామపక్షాల నిరసన

▶ వార్త 8లో..

112 కిలోల గంజాయి పట్టివేత

▶ వార్త మెయిన్‌లో..

సుంకరమెట్టలో ఉడెన్ బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ఏజెన్సీలో పవన్ కల్యాణ్ విస్తృత పర్యటన

వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ 8లో..

గ్రావెల్ దొంగలు

- పంచదార్లలో రాత్రిపూట తవ్వకాలు
- ఎస్ఇజెడ్, ఎన్ఎఒబి, ఇతర చోట్లకు సరఫరా
- ఎమ్మెల్యే సుందరపు అనుచరుల బరితెగింపు
- కళ్లు మూసుకుంటున్న అధికారులు

పంచదార్ల కొండపై గ్రావెల్ తవ్వకాలు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, రాంబిల్లి విలేకరి

దేశ సేవకోసం రాజకీయాల్లోకి వచ్చానని అడిగినోడికి, అడగనోడికి, అవసరంలేనివాడికి చెప్పుకొని తిరిగే యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ తన సొంత యలమంచిలి నియోజకవర్గంలో గ్రావెల్, ఇసుక దొంగలను నియంత్రించలేకపోతున్నారు. యలమంచిలి, అచ్యుతాపురం రోడ్‌లోని రాంబిల్లి మండలం, పంచదార్ల కొండ గ్రావెల్‌ను రాత్రుల్లో తవ్వి లారీల్లో తరలించుకుపోతున్నారు. ప్రొక్లైన్‌తో తవ్వి తీసుకెళ్తున్న అధికార పార్టీ నాయకులకు ఎమ్మెల్యే ఆశీస్సులున్నాయని తెలిసి రెవెన్యూ, పోలీసు, మైనింగ్ శాఖాధికారులు అక్రమ గ్రావెల్ తవ్వకాలను కళ్లెత్తిచూడ్డంలేదు. ఎమ్మెల్యే అనుచరులు ఆదాయమొచ్చే పనులన్నీ మండల స్థాయిలో చేసుకుంటున్నట్లు నియోజకర్గంలో ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే అనుచరులు కావడంతో పంచదార్ల పుణ్యక్షేత్రం సమీపంలోని కొండ గ్రావెల్‌కు అనుమతుల్లేకుండా ఇష్టానుసారం తవ్వుకుపోతున్నా అధికారులు అరికట్టడానికి భయపడుతున్నారు.

సెలవు రోజుల్లో పగలే గ్రావెల్ తవ్వుకుపోగా, పనిదినాల్లో రాత్రిపూట లారీలతో తరలించుకుపోతున్నారు. ఎస్ఇజెడ్, ఎన్ఎఒబి యలమంచిలి నియోజకవర్గ పరిధిలో ఉండడంతో అక్కడ జరుగుతున్న పనులకు ఇక్కడ నుంచి అక్రమంగా తరలించి లారీ గ్రావెల్‌ను రూ.8 నుంచి రూ.9వేలకు అమ్ముతున్నారు. పంచదార్లలో పేదలకు ఇచ్చిన డి పట్టా భూములతో పాటు అటవీ భూముల్లో కూడా గ్రావెల్ తవ్వుతున్నారని గ్రామస్తులు తెలిపారు. పంచదార్ల నుంచి

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

'విశ్వనాథ్' చుట్టూ ఉచ్చు

పోర్టు ఇచ్చేసింది. వాటర్ వరల్డ్ పేరుతో స్విమ్మింగ్ పూల్ ఒకటి సదరు కాంట్రాక్టరు ఏర్పాటు చేసినప్పటికీ భద్రతా ప్రమాణాలు లేవన్న విమర్శలు పిల్లల తల్లిదండ్రుల నుంచీ వినిపిస్తూ ఉన్నా పోర్టు యాజమాన్యం పట్టించుకోలేదు. మొత్తంగా పోర్టు ఆడిటోరియం తాలూకా క్రీడా స్ఫూర్తి దెబ్బతిందన్న ఆరోపణలు ఎల్లెడలా వ్యాప్తి చెందిన నేపథ్యంలో పలు వరుస ఘటనలు ఈ స్టేడియంలో చోటుచేసుకుంటున్నాయి. తాజాగా బాలుడు స్విమ్మింగ్ పూల్‌లో మృతి చెందడంతో పోర్టు లీజు విషయం వివాదాస్పదంగా మారింది. ఘటన జరిగాక అధికారుల హడావుడి... టూరిజం అధికారుల తనిఖీలు ప్రారంభం అయ్యాయి. అంతేకాదు వాటర్ వరల్డ్‌ను మూసివేసేందుకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీచేశారు. డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారితో విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. స్థానిక సీతమ్మధార తహశీల్దార్ నివేదిక తయారు చేసి ఇవ్వాలని కలెక్టర్ ఎంఎన్.హరేందిర ప్రసాద్ ఆదేశించారు.

పోర్టుతో అగ్రిమెంట్‌పైనా ప్రభుత్వం ఆరా

పోర్టు ఆడిటోరియంలోని ఇండోర్, అథ్లెటిక్స్ గ్రౌండ్ ప్రాంగణాలను రెండేళ్ల క్రితమే పోర్టు యాజమాన్యం సదరు విశ్వనాథ్‌కు లీజుకిచ్చేసింది. దీన్ని ఆసరాగా చేసుకున్న కాంట్రాక్టరు మొత్తంగా పోర్టు సేడియంలోని పలు స్థలాలను వాడుకుంటున్నా పోర్టు అధికారులు గుడ్లప్పగించి చూస్తున్నారు. బిడ్డింగ్ ప్రాసెస్‌లోనే కాంట్రాక్టరుకు వెళ్లినా 'అమ్యూజ్‌మెంట్ పేరుతో స్నో పార్కులు, వాటర్ పార్కులను పెద్దఎత్తున దీంట్లో నిర్వహిస్తూ వ్యాపారమయం చేసెయ్యడంతో ఒక పిల్లవాడికి నెలకు రూ.8వేలకు పైగా వసూలు చేయడం విమర్శలకు తావిస్తోంది. పోర్టుతో కుదుర్చుకున్న ఒప్పందంలోనూ అవకతవకలున్నాయన్నది స్పష్టమవుతోంది. ఈ తాజా పరిస్థితుల్లో పోర్టు యాజమాన్యం ఈ కాంట్రాక్టుపై సమీక్షకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

గ్రావెల్ దొంగలు

వెంకటాపురం వరకు విశాలమైన కొండ కిందభాగంలో రవాణాకు అనువైన ప్రదేశాన్ని ఎంచుకొని గ్రావెల్‌ను తరలిస్తున్నారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు కొండ గ్రావెల్‌ను తవ్వగా, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే అనుచరులు ఆ పనిచేస్తున్నారు. అచ్యుతాపురం మండలంలోని పలు కొండల వద్ద గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ, ఫారెస్టు భూముల్లో ప్రభుత్వానికి చెందినవని ఆ శాఖలు బోర్డులు ఏర్పాటుచేయలేదు. గ్రావెల్ తవ్వకాలకు అనుమతులిచ్చిన చోట సర్వే నెంబర్లు, హద్దులను నిర్ణయించి, లీజుదారుని పేరు, లీజు పొందిన తేదీ, గడువు తేదీతో బోర్డు ప్రదర్శించాల్సివుంది. తవ్వకాలకు అనుమతులివ్వని ప్రభుత్వ భూముల్లో భూములు పరిరక్షణ, అక్రమ తవ్వకాలకు అవకాశంలేకుండా హెచ్చరిక బోర్డులు పెట్టాల్సివుంది. ఈ రక్షణ చర్యలు అధికారులు తీసుకోకపోవడంతో అధికార పార్టీ అక్రమాలకు లైసెన్సు ఇచ్చినట్లవుతోంది.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యాన వైశాఖ కలంజియ సొసైటీ పరిధిలోని పప్పులవీధి క్లస్టర్‌లో మెడికవర్ హాస్పిటల్ సహకారంతో మంగళవారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గుండె, కేన్సర్, నేత్ర సంబంధ సమస్యలపై తనిఖీలు చేశారు. బిపి, సుగర్, ఈసీజీ టెస్టులు 150 మందికి చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పలు నియమాలు పాటిస్తే గుండె జబ్బులు, కేన్సర్ రాకుండా నివారించవచ్చన్నారు. మెడి కవర్ హాస్పిటల్ డాక్టర్లు వై.శ్రావణ కుమార్, జాకియా కౌసర్, సింధు, సూర్య కీర్తన మాట్లాడుతూ, గుండె సంబంధిత సంబంధ వ్యాధులు, స్క్రీనింగ్‌పైన అవగాహన కల్పించారు. కేన్సర్ రాకుండా ముందు జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గోడి నరసింహాచారి, గోడి విజయలక్ష్మి, మెడికవర్ హాస్పిటల్ ఏరియా కోఆర్డినేటర్ వి.కిరణ్ కుమార్, ధాన్ ఫౌండేషన్ హెల్త్ కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ, వి.అప్పలరాజు, ఎస్.కస్తూరి, లక్ష్మి, టి.ధనలక్ష్మి పాల్గొన్నారు.

నిర్మాణ్ ఎన్జీవో సేవలు భేష్ : ఎంపీ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిర్మాణ్ ఎన్జీవో హెచ్ఆర్ కాన్‌క్లేవ్ చేస్తున్న కృషి అభినందనీయమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ కొనియాడారు. ఇంపాక్ట్ హైరింగ్ కాన్సెప్ట్‌పై ఫోర్ పాయింట్స్ హోటల్‌లో నిర్మాణ్ ఎన్జీవో హెచ్ అర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్, పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ భారతదేశం ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న సమయంలో, అన్ని వర్గాలకూ సమాన అవకాశాలను కల్పించే విధానాలకు నిర్మాణ్ ఎన్జీవో హెచ్అర్ సంస్థ కృషి చెయ్యడం హర్షించదగిన విషయమన్నారు. నిర్మాణ్ ఎన్జీవో హెచ్అర్ సంస్థ ఫౌండర్ అండ్ సిఇఒ మయూర్ పట్నాల మాట్లాడుతూ, "ఇంపాక్ట్ హైరింగ్ కేవలం ఉద్యోగావకాశాలు కల్పించడమే కాదని, ప్రతి ఒక్కరికి ఆర్థిక వ్యవస్థలో సమాన భాగస్వామ్యాన్ని కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను కూటమి ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని కోరుతూ విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకు సిఐటియు నాయకులతో కలిసి కార్మికులు సామూహిక వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జివిఎంసి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆర్గనైజ్ సెక్రటరీ వి.కృష్ణారావు, సహాయ కార్యదర్శి జె.ఆర్.నాయుడు కార్మికుల కష్టాలను వివరించారు. గత వైసిపి ప్రభుత్వం పర్మినెంట్ చేస్తామని చెప్పి ఆప్కాస్‌లో చేర్చిందని గుర్తుచేశారు. ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దుచేసి పాత పద్ధతిలో కాంట్రాక్ట్ విధానాన్ని తెస్తామని చెప్పడంతో కార్మికులలో ఆందోళన మొదలైందని తెలిపారు. కాంట్రాక్ట్ పద్ధతి అంటే దోపిడీ, వేధింపులు, తొలగింపులు పెరుగుతాయని, చేతికి పూర్తి జీతం, ఇఎస్ఐ, పిఎఫ్ డబ్బులు ఖాతాలకు జమకాకుండా అభద్రత ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఆప్కాస్‌ను కొనసాగిస్తూనే కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. 60 ఏళ్లుదాటిన, సిక్, డెత్ స్థానాల్లో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. పనిముట్లు ఇవ్వకుండా కార్మికుల డబ్బులతో కొనిపించడం సిగ్గుచేటన్నారు. తక్షణమే కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

వినతిని తీసుకోని గంటా

వెలగపూడి ఆఫీస్ నుంచి కార్మికులంతా ప్రదర్శనగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇంటికి వెళ్లారు. ఎమ్మెల్యే ఇంట్లో ఉన్నప్పటికీ కనీసం గంటన్నరపాటు కార్మికులను వేచి ఉంచారు తప్ప వినతిపత్రాన్ని తీసుకోకపోవడం కార్మికులను అవమానపర్చడమేనని నాయకులు పేర్కొన్నారు. పిఎలు వచ్చి వినతిపత్రం ఇవ్వాలని కోరగా ఎమ్మెల్యే వస్తే నేరుగా అందజేస్తామని, తమ బాధలు ఆయనతో చెప్పుకుంటామని కార్మికులు తేల్చి చెప్పి అక్కడి నుంచి వినతిపత్రం ఇవ్వకుండా వెళ్లిపోయారు. ప్రజా ప్రతినిధి కార్మికుల కష్టాలు వినడానికి కూడా సిద్ధంగా లేకపోవడం దుర్మార్గమని నాయకులు విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు ఆర్.శ్రీను, కె.కుమారి, ఆదినారాయణ, సిహెచ్.శేషుబాబు, కొండమ్మ, శ్రీదేవి, విజయ, చెల్లయమ్మ, రాజు, గోపి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు పరిహారం

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ : రోడ్డు ప్రమాద బాధితులకు పరిహారం అందజేసినట్లు పోలీస్ కమిషనరేట్ కార్యాలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. చనిపోయిన వ్యక్తికి రూ.2 లక్షలు, గాయాలు పాలైన వ్యక్తికి రూ.50 వేలు చొప్పున ఇద్దరికి రూ.2,50,000లు పరిహారాన్ని రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా అందజేసినట్లు పేర్కొన్నారు. హిట్ అండ్ రన్ ప్రమాదాల్లో చనిపోయిన మురపాల రాములుకు రూ.2 లక్షలు, తీవ్ర గాయాలు పాలైన సయ్యద్ రెహమాన్, సయ్యద్ జమీర్ అలీలకు ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసినట్లు తెలిపారు.

ఎవిఎన్‌లో మరో ఎన్‌సిసి కేంద్రం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఓల్డ్ టౌన్‌లోని ఎవిఎన్ కళాశాలలో మరొక ఎన్‌సిసి కేంద్రాన్ని కళాశాల కరస్పాండెంట్ ఎవి.బానోజీ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం యువత పాటు పడాలని కోరారు. ప్రిన్సిపల్ ఎం.సింహాద్రి నాయుడు, వైస్ ప్రిన్సిపల్ పి.కృష్ణకుమారి, కమాండెంట్ కె.అరుణ్‌సాయి కుమార్, డి.అనిత పాల్గొన్నారు.

స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ కృషి అభినందనీయం

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ : పుస్తకాలు లేకుండా విద్యను బోధించడంలో స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ చేస్తున్న కృషి అభినందనీయమని తెలంగాణ స్కూల్ కరస్పాండెంట్ దేవేందరరెడ్డి కొనియాడారు. స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ బ్రాంచ్‌కు తెలంగాణకు పాఠశాలలకు చెందిన 27 మంది కరస్పాండెంట్లు సందర్శించారు.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. 21 / 2021 in O.S.No. 148 / 2016

Between:
Smt. Vaddadi Sridevi . . . Decree Holder
And:
Rajana Padamatayya & Others
. . . Judgement Debtors

వేలం ప్రకటన

పైనెంబరు దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఇందలి Judgement Debtors తాలుకా అమలు షెడ్యూలు దాఖలా ఆస్తిని వేవలం వేయించవలసిందిగా DHR/వాది కోరుతూ పై అమలు గ్రంథమును దాఖలు చేయగా సమరు అమలు గ్రంథము వేలం నిమిత్తం తే: 25-04-2025దీని వాయిదా అయివున్నందున వేలంపాట యందు పాడుకొనదలచినవారు తే: 25-04-2025దీని ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టు వారి యెదుటకు హాజరై శ్రీకోర్టు వారు జరుపు బహిరంగ వేలం పాట యందు పాల్గొని వేలం షరతులుకు లోబడి పాడుకొనవచ్చును. ఇంకన్ను యితర వివరములు కావలసిన యెడల పై కోర్టులో Deputy Nazar వారి కార్యాలయములో గాని లేదా యీ దిగువ తెలిపిన Decree Holder యొక్క అడ్వకేట్ గారి కార్యాలయములో గాని అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరం

Visakhapatnam Revenue Division Anakapalle Registration District - Kasimkota Mandal - Kasimkota Gram Panchayat Limits - Kasimkota Village - Dwarapureddy Street - RCC house bearing Assessment No.1285, Door No.11-31 in Survey No.109 and situated to eastern side of road and bounded by:
East : House of Chebrolu Prakasarao
West : Rahadari site leaved by the defendants (Rajana Padamatayya & Rajana Nookeswara Rao) to some extent and site of Gunturu Venkateswara Rao to some extent
North: House of Rajana Kalyanam
South: House of Rajana Mahalaxmi
The measurements are:
East to West : 40 feet / 12.02 Meters;
North to South: 26 feet / 7.81 Meters
and the total extent of site is 115.55 Square yards/97.062 Square Meters and where in Ground Floor RCC slab house was constructed about 17 years back in an extent of 1000 Square feet with electric connections, deposits along with all easement rights such as way, water etc.
Decree Holders' value is Rs.5,00,000/-
Amine Value is Rs. 10,00,000/-
Market value is Rs.18,33,000/-
JDrs value: Not given

Anakapalli.
Dt. 8-4-2025
LANKA JAGANNADHAM
LANKA PARVATEESWAR
Advocates, Anakapalli.

IN THE HONOURABLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A.188/2024 in O.S.603/2024

Between:
Smt.Bhattu Sudhadevi
...Petitioner/plaintiff
And:
Sri Bendapudi Krishna & 2 others
... Respondents/defendants
To
Respondents/Defendants Nos.1 & 2:
1) Sri Bendapudi Krishna, S/o.late Sri Bendapudi Yogananda Narasimham, aged 56 years, residing at Flat No.302, Jasper Apts., Near GRT Jewellers down, CBM Compound, Visakhapatnam-530 003.
2) Sri Vuruva Kunnath Naveen Sridhar, S/o.Sri Vuruva Kunnath Sridharan, aged about 40 years, residing at Door No.53-19-9/1, P & T Colony, Near Gayathri Pathasala, Chaitanya Nagar, Visakhapatnam-530013
Please take notice that the above named petitioner/plaintiff filed the above I.A. against you and another and the matter is coming for your appearance in the above proceedings and stands posted to **16-04-2025,** on that day you should personally or through Advocate attend before the above said Hon'ble Court at 10-30 A.M. failing which the matter will be heard and determined in your absence ex parte as per law.
(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K. KANAKA RAJU
M.A.S.PRABHA
Advocates, Visakhapatnam

IN THE HONOURABLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A.189/2024 in O.S.603/2024

Between:
Smt.Bhattu Sudhadevi
...Petitioner/plaintiff
And:
Sri Bendapudi Krishna & 2 others
... Respondents/defendants
To
Respondents/Defendants Nos.1 & 2:
1) Sri Bendapudi Krishna, S/o.late Sri Bendapudi Yogananda Narasimham, aged 56 years, residing at Flat No.302, Jasper Apts., Near GRT Jewellers down, CBM Compound, Visakhapatnam-530 003.
2) Sri Vuruva Kunnath Naveen Sridhar, S/o.Sri Vuruva Kunnath Sridharan, aged about 40 years, residing at Door No.53-19-9/1, P & T Colony, Near Gayathri Pathasala, Chaitanya Nagar, Visakhapatnam-530013
Please take notice that the above named petitioner/plaintiff filed the above I.A. against you and another and the matter is coming for your appearance in the above proceedings and stands posted to **16-04-2025,** on that day you should personally or through Advocate attend before the above said Hon'ble Court at 10-30 A.M. failing which the matter will be heard and determined in your absence ex parte as per law.
(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K. KANAKA RAJU
M.A.S.PRABHA
Advocates, Visakhapatnam

IN THE HONOURABLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.603/2024

Between:
Smt.Bhattu Sudhadevi ... Plaintiff
And:
Sri Bendapudi Krishna & 2 others
... Defendants
To
Defendants Nos.1 & 2:
1) Sri Bendapudi Krishna, S/o.late Sri Bendapudi Yogananda Narasimham, aged 56 years, residing at Flat No.302, Jasper Apts., Near GRT Jewellers down, CBM Compound, Visakhapatnam-530 003.
2) Sri Vuruva Kunnath Naveen Sridhar, S/o.Sri Vuruva Kunnath Sridharan, aged about 40 years, residing at Door No.53-19-9/1, P & T Colony, Near Gayathri Pathasala, Chaitanya Nagar, Visakhapatnam-530013
Please take Summon that the above named plaintiff filed the above Suit against you and another and the matter is coming for your appearance in the above proceedings and stands posted to **16-04-2025,** on that day you should personally or through Advocate attend before the above said Hon'ble Court at 10-30 A.M. failing which the matter will be heard and determined in your absence ex parte as per law.
(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K. KANAKA RAJU
M.A.S.PRABHA
Advocates, Visakhapatnam

IN THE HONOURABLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A.186/2024 in O.S.604/2024

Between:
Smt.Bhattu Sudhadevi
...Petitioner/Plaintiff
And:
Sri Bendapudi Krishna & 2 others
... Respondents/Defendants
To
Respondent/Defendant no.1:
Sri Bendapudi Krishna, S/o.late Sri Bendapudi Yogananda Narasimham, aged 56 years, residing at Flat No.302, Jasper Apts., near GRT Jewellers down, CBM Compound, Visakhapatnam-530 003.
Please take Notice that the above named Petitioner/Plaintiff filed the above I.A against you & 2 others and the matter is coming for your appearance in the above proceedings and stands posted to **16-04-2025**, on that day you should personally or through Advocate attend before the above said Hon'ble Court at 10-30 A.M. failing which the matter will be heard and determined in your absence ex parte as per law.
(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K. KANAKA RAJU
M.A.S.PRABHA
Advocates, Visakhapatnam

IN THE HONOURABLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A.187/2024 in O.S.604/2024

Between:
Smt.Bhattu Sudhadevi
...Petitioner/Plaintiff
And:
Sri Bendapudi Krishna & 2 others
... Respondents/Defendants
To
Respondent/Defendant no.1:
Sri Bendapudi Krishna, S/o.late Sri Bendapudi Yogananda Narasimham, aged 56 years, residing at Flat No.302, Jasper Apts., near GRT Jewellers down, CBM Compound, Visakhapatnam-530 003.
Please take Notice that the above named Petitioner/Plaintiff filed the above I.A against you & 2 others and the matter is coming for your appearance in the above proceedings and stands posted to **16-04-2025**, on that day you should personally or through Advocate attend before the above said Hon'ble Court at 10-30 A.M. failing which the matter will be heard and determined in your absence ex parte as per law.
(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K. KANAKA RAJU
M.A.S.PRABHA
Advocates, Visakhapatnam

IN THE HONOURABLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.604/2024

Between:
Smt.Bhattu Sudhadevi
... Plaintiff
And:
Sri Bendapudi Krishna & 2 others
... /Defendants
To
Defendant no.1:
Sri Bendapudi Krishna, S/o.late Sri Bendapudi Yogananda Narasimham, aged 56 years, residing at Flat No.302, Jasper Apts., near GRT Jewellers down, CBM Compound, Visakhapatnam-530 003.
Please take summons that the above named plaintiff filed the above suit against you & 2 others and the matter is coming for your appearance in the above proceedings and stands posted to 16-04-2025, on that day you should personally or through Advocate attend before the above said Hon'ble Court at 10-30 A.M. failing which the matter will be heard and determined in your absence ex parte as per law.
(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K. KANAKA RAJU
M.A.S.PRABHA
Advocates, Visakhapatnam

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి రాంబాబు

ప్రజాశక్తి- పద్మనాభం.: మండలంలోని 22 పంచాయతీ గ్రామాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన నిధులు సమకూరుస్తామని ఎంపిపి కె.రాంబాబు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన 18వ సాదారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇఇ హరీష్ మాట్లాడుతూ, తాగునీటికి సంబంధించి మండలంలో 14 పనులు మంజూరయ్యాయన్నారు మూడు పనులకు సంబంధించి ఎవరూ టెండర్లు వేయకపోవడంతో నిధులు వెనక్కు మళ్లి పోయాయన్నారు. వెంకటాపురంలో జల్‌జీవన్ మిషన్ కుళాయి పైపులైన్లు సిమెంటురోడ్లపైనే అడ్డంగా వేయడంతో వాహనాల రాకపోకలతో పాడయ్యాయని, తగు చర్యలు చేపట్టాలని ఆగ్రామ సర్పంచ్ కర్రి రమణ కోరారు. పాడిపశువులకు నీటితొట్టెల నిర్మాణానికి అనుమతులు ఉన్నాయని ఎపిఒ వరలక్ష్మి తెలిపారు. గ్రామాల్లో చెరువు గట్లు పటిష్టపరిచి, వాటిపై రోడ్ల నిర్మాణం, మొక్కలు నాటేందుకు పల్లె పుష్కరిణి అనే కొత్త పథకం ప్రవేశపెట్టారని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎపిఎం సాయిరమేష్ మాట్లాడుతూ, గ్రామాల్లో కుటుంబ వార్షిక సర్వేకు సహకరించాలన్నారు. గంధవరం గ్రామంలో కుళాయిల ద్వారా తాగునీరు వస్తోందని పత్రికల్లో వచ్చినంత వరకు అధికారులు ఏం చేస్తున్నారని ఎంపిపి రాంబాబు ప్రశ్నించారు. తక్షణం ఆ సమస్య పరిష్కరించాలన్నారు ఈనెల 12,13,14 తేదీల్లో బంగారమ్మ ఉత్సవాల నేపథ్యంలో గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని శేరిఖండం సర్పంచ్ చిన్నారావు కోరారు. పండుగ రోజుల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామని ఎంపిపి భరోసానిచ్చారు. వెటర్నరీ డాక్టర్ లక్ష్మణరావు, వ్యవసాయాధికారి బివి.చలం, మండల ఎఇఇ వెంకటేశ్వరరావు తమ శాఖల ప్రగతిని వివరించారు. సమావేశంలో ఎంపిడిఒ విజయకుమార్, జెడ్‌పిటిసి గిరిబాబు, వైస్ ఎంపిపి రాజేశ్వరి పాల్గొన్నారు.

ఎపిఒను సత్కరిస్తున్న ఎంపిపి రాంబాబు, తదితరులు

బదిలీ ఎపిఒకు సత్కారం

పద్మనాభం మండల ఉపాధి హామీ పథకం ఎపిఒగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించి, ఆనందపురం మండలానికి బదిలీపై వెళుతున్న వరలక్ష్మిని మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రాంబాబు ఆధ్వర్యంలో సత్కరించారు. ఎంపిడిఒ విజయ్ కుమార్ జెడ్‌పిటిసి ఎస్ గిరిబాబు, వైస్ ఎంపిపి రాజేశ్వరి పాల్గొన్నారు.

బాలుడు మృతిపై నివేదిక ఇవ్వండి

ప్రజాశక్తి-సీతమ్మధార : విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్,వాటర్ వరల్డ్‌లో బాలుడు మృతి చెందిన ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి పూర్తి నివేదిక అందించాలని పోలీసులు, జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత సంస్థ ప్రతినిధులను మంగళవారం ఆదేశించినట్లు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు. చిన్నారి రిషి(7) మరణానికి కమిషన్ తరపున సంతాపం ప్రకటించారు. బాలుని మృతికి వాటర్ వరల్డ్ యాజమాన్యం నిర్లక్ష్యం ఎంతవరకు ఉంది, ఇతర కారణాలేంటి? అక్కడ చిన్నపిల్లల భద్రతకు ఏమేం చర్యలు చేపట్టారు, స్పోర్ట్స్ క్లబ్‌లో ఉన్న సౌకర్యాలు, రక్షణ చర్యలు తదితర అంశాలపై విచారణ జరిపి అందించిన నివేదిక ఆధారంగా తగు చర్యలకు బాలల హక్కుల కమిషన్ సిఫార్సు చేస్తుందన్నారు.

బాందేవుపురం మాజీ ఎంపిటిసి మృతి

ప్రజాశక్తి -పద్మనాభం: మండలంలోని విలాస్‌ఖాన్ పాలెం గ్రామానికి చెందిన బాయి అప్పలస్వామి, మంగళవారం మృతి చెందారు. 2004 ఎన్నికల్లో ఎంపిటిసిగా గెలుపొందారు. ప్రస్తుతం వైసిపిలో ఉన్నారు. అప్పలస్వామి అంత్యక్రియలు ఆయన స్వగ్రామం విలాస్‌ఖాన్‌పాలెంలో నిర్వహించారు.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO.4885 OF 2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff
And
Sri Mammula Srinivasa Rao, S/o. Late. Sri M.Sanyari Rao, aged about 52 years, Oc; Mahalashmi Kirana Generals, R/o. 20-73-2/2, Assipapa Street, Polamma Temple, near A.V.N. College, Chengala Rao peta, Visakhapatnam-530001. ...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.2,21,535.95Ps. (Rupees Two Lakh Twenty One Thousand Five Hundred Thirty Five and Ninety Five Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to 15-04-2025 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036

రాయితీ రుణాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి -గాజువాక : బిసి, ఇతర కార్పొరేషన్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రాయితీపై స్వయంఉపాధి రుణాల మంజూరుకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. మంగళవారం గాజువాక జోనల్ కార్యాలయంలో పెద్దఎత్తున లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటివరకు 2909 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

టిడ్కో ఇళ్లు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి -ములగాడ : అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను పంపిణీ చేయాలని సిపిఐ నేతలు పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి కాంద్రేగుల సత్యాంజనేయ, సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు కోరారు. తక్షణ చర్యలు చేపట్టకుంటే ఆందోళన తప్పదని, తామే గృహప్రవేశాలు చేయిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎన్‌వి త్రినాథ్, వై కనకేశ్వరరావు, కామేశ్వరరావు పాల్గొన్నారు,

పాస్‌పోర్ట్ పోయినవి

నేను **ఉండా నాగరాజు**
తండ్రి రాజారావు, తేది: 04-04-2025న
గిడుతూరు ఇంటి నుండి
మాకవరపాలెం బైక్‌లో వెళ్తుండగా నా
పాస్‌పోర్ట్ పోయినది.
నా పాస్‌పోర్ట్ నెంబర్ Z4668785
నా పాస్‌పోర్ట్ దొరికిన వారు దయచేసి
ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

ఉండా నాగరాజు
సెల్ : 7471170143

'సాంకేతిక'లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి -మధురవాడ : పిఎం పాలెంలోని సాంకేతిక ఇంజినీరింగ్ కాలేజీలో మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. చెన్నై డునామిస్ మషేన్స్ సంస్థ తమ తమ కార్యకలాపాలను విస్తరించడంలో భాగంగా డునామిస్ మషేన్స్ చెన్నై విభాగానికి 52 మంది ఇంజనీర్ ట్రైనీలను ఎంపిక చేసుకుంది. సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ నుంచి 22 మంది, సాంకేతిక పాలిటెక్నిక్ కాలేజీ నుంచి 10 మంది, ఆళ్వార్ దాస్ పాలిటెక్నిక్ నుంచి ముగ్గురు, సమీప కాలేజీల నుంచి 17మందిని ఎంపిక చేసినట్లు సాంకేతిక విద్యాసంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ మీరా కుమారి తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు జూన్ మొదటి వారంలో విధుల్లో చేరుతారని ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె.తులసి కృష్ణకుమార్ తెలిపారు. ఆళ్వార్ దాస్ గ్రూప్ సెక్రటరీ, కరెస్పాండంట్ డాక్టర్. ఎస్‌విహెచ్. రాజేంద్ర, ఇడి సుంకరి రాహుల్ ఆళ్వార్‌దాస్, ఇఒ మధుభట్, ఎ.నాగేశ్వరరావు, అక్షత కొండూర్, విష్ణు కొండూర్, వి. శివరాంప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్. టివి.రామకృష్ణ పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VISAKHAPATNAM
O.S.1063/2021

Between:
Smt. Dantuluri Uma Sundari & 2 others ...Plaintiffs
And:
Ocean View Enclave Owners Association & 4 others ...Defendants

SUMMONS

To,
D-1: Ocean View Enclave Owners Association, Rep. by its President Sri J. Hari Kumar, S/o Not known to the plaintiffs, Hindu, aged 60 years, R/o D.No.15-15-15, Gorapalli Beach Residency, Flat No.303, Visakhapatnam,
D-3: Sri Manyam Vijaya Kumar, S/o. Sri Manyam Appa Rao,Hindu, aged 47 years, R/at D.No.39-6-7, Sector-6, MuraliNagar, Visakhapatnam-7
D-4: M/s Meridian Promoters Pvt. Ltd., a company incorporatedunder Indian Companies Act 1956, with its Register office D. No. 47-7-107, 5th Lane, Dwaraka Nagar, Visakhapatnam-16, Rep. by its Managing Director, Sri P.S.Mangapathi Raju, S/o. Late Narasimha Raju, Hindu, aged 56 years, O/o D. No. 47-7-107, 5thLane, Dwaraka Nagar, Visakhapatnam-16.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the V Addl. Civil Judge (Junior Division) at Visakhapatnam in O.S.1063/2021 on **25-04-2025** at **10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-pate orders against all of you.

(ByOrder of the Hon'ble Court)
D.V.V.R.PRATAP
R.SARADA NAGARJUN
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VISAKHAPATNAM
I.A.209/2021 in O.S.1063/2021

Between:
Smt. Dantuluri Uma Sundari & 2 others ...Petitioners/Plaintiffs
And:
Ocean View Enclave Owners Association & 4 others ...Respondents/Defendants

NOTICE

To,
R-1: Ocean View Enclave Owners Association, Rep. by its President Sri J. Hari Kumar, S/o Not known to the plaintiffs, Hindu, aged 60 years, R/o D.No.15-15-15, Gorapalli Beach Residency, Flat No.303, Visakhapatnam,
R-3:Sri Manyam Vijaya Kumar, S/o. Sri Manyam Appa Rao, Hindu, aged 47 years, R/at D.No.39-6-7, Sector-6, Murali Nagar, Visakhapatnam-7
R-4: M/s Meridian Promoters Pvt. Ltd., a company incorporated under Indian Companies Act 1956, with its Register office D. No. 47-7-107, 5th Lane, Dwaraka Nagar, Visakhapatnam-16, Rep. by its Managing Director, Sri P.S. Mangapathi Raju, S/o. Late Narasimha Raju, Hindu, aged 56 years, O/o D. No. 47-7-107, 5th Lane, Dwaraka Nagar, Visakhapatnam-16.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the V Addl. Civil Judge (Junior Division) at Visakhapatnam in I.A. 209/2021 in O.S.1063/2021 on **25-04-2025** at **10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-pate orders against all of you.

(By Order of the Hon'ble Court)
D.V.V.R. PRATAP
R. SARADA NAGARJUN
Advocates, Visakhapatnam

దావా సమను
మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 2/2021

Between:
సూరంపూడి కేశవరావు & అనదర్ **-వాద్లు**
AND
మట్టపర్తి వెంకటరావు (died) వగైరాలు **-ప్రతివాద్లు**

To:
మట్టపర్తి శ్రీదేవి, D/o. late వెంకటరావు, 31 సం॥లు, ఉద్యోగం, డోర్ నెం. 42-15-3/11, క్వార్టర్ నెం. 556/12, రైల్వే క్వార్టర్స్, దొండపర్తి, విశాఖపట్నం, విశాఖపట్నం అర్బన్ మండలం, విశాఖపట్నం DMC ***-4వ ప్రతివాది***

పై నెంబరు దావా గ్రంథమునకు సంబంధించి 4వ ప్రతివాది యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **దివి. 22-4-2025 వాయిదాగా అయి వున్నది. కాబట్టి మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ దాఖలు చేసుకోవలెను. లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 22-4-2025

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
టి.వి.నారాయణరెడ్డి
పిటిషనర్/ DHr తరపు అడ్వకేట్
అనపర్తి, సెల్: 9849484239

ఆలయ పునర్నిర్మాణం పరిశీలన

ప్రజాశక్తి పద్మనాభం : . అనంతపద్మనాభ స్వామి కొండపై జరుగుతున్న ఆలయ పునర్నిర్మాణ పనులు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఆలయంలో కొత్తగా చేపట్టాల్సిన పనులను గుర్తించి, వాటిని త్వరగా పూర్తిచేయాలని ఆలయ ఇఒ నానాజీబాబుకు సూచించారు. అనంతరం పద్మనాభం నుండి రెడ్డిపల్లి రోడ్డును పరిశీలించారు. రెడ్డిపల్లి గ్రామంలో వంశీ అనే కార్యకర్త ఇంట్లో కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి మండల అధ్యక్షులు కె.రమణ మాజీ అధ్యక్షుడు కె.నగేష్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు పావనిపాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని పెద్దిపాలెం ఫీడర్ లైన్ మరమ్మతుల దృష్ట్యా ఈనెల 9న బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎపిఇపిడిసిఎల్ ఎఇఇ అప్పలనాయుడు తెలిపారు. చందక, పోడుగుపాలెం వెంకటాపురం, జగన్నాథపురం, గోట్టిపల్లి, కుసులవాడ తదితర ప్రాంతాలకు విద్యుత్ ఉండదన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుత్‌షాక్‌తో గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి -తగరపువలస: విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలతో విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న నిమ్మకాయల శ్రీను (59) ఆరోగ్యం విషమించడంతో సోమవారం రాత్రి మృతి చెందాడు.పోలీసుల కథనం ప్రకారం, ఒకటోవార్డు తగరపువలస ,శ్రీ నగర్ కాలనీకి చెందిన నిమ్మకాయల శ్రీను (59) సోమవారం ఇంటి పిట్ట గోడపై ఆరబెట్టిన బట్టలను తీసే క్రమంలో విద్యుదాఘాతానిక్ గురై కిందన సిమెంట్‌రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయమైంది. విశాఖ కెజిహెచ్‌కు తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. మృతుని భార్య కాసులమ్మ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ఆర్‌పి త్రినాథ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు

ఘనంగా జూ ప్రేమికుల దినోత్సవం

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో మంగళవారం జాతీయ జూ ప్రేమికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పిసిసిఎఫ్ అజయ్ కుమార్ నాయక్, అడిషనల్ పిసిసిఎఫ్(వైల్డ్ లైఫ్ అండ్ హెచ్‌ఆర్‌డి) శాంతిప్రియ పాండే, అడిషనల్ పిసిసిఎఫ్(సిఎఎమ్‌పిఎ అండ్ ఎఫ్‌సిఎ) రాహుల్ పాండే, సిఎఫ్‌బిఎం.దివాన్ పాల్గొని జూక్యూరేటర్ జి.మంగమ్మతో కలిసి జూ లవర్స్‌డే పోస్టర్‌ను ఆవిష్కరించారు జూ పార్కులోని అన్ని జంతువుల ఆవరణలను, ఆవాసాలను సందర్శించారు. జంతువుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జూ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్స్ జి.గోపి, గోపాలనాయుడు, జూ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి- సీతమ్మధార: అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ నూతనకమిటీ ప్రమాణ స్వీకారం మంగళవారం అంబేద్కర్ భవన్‌లో జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా బొడ్డేటి కల్యాణ్‌రావు, కార్యదర్శిగా జెవి ప్రభాకర్, ఇతర ప్రతినిధులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ భవనం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు

కాలువ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డు అప్పల నరసింహనగర్ కాలనీలో రూ.31లక్షల జివిఎంసి నిధులతో ప్రధాన కాలువ నిర్మాణ పనులకు వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ప్రధాన కాలువ నిర్మాణానికి నిధులు మంజూరుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే గణబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అధ్యక్షులు బొడ్డేటి విజయకుమార్, టిడిపి నాయకులు ఎం శ్రీకాంత్, ఎస్ రవి, పి రమణ, కాళ్ల కృష్ణ, కోతలంక చిన్నారావు పాల్గొన్నారు.

పిఎంశ్రీ పనులపై సంతృప్తి

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస జెడ్‌పి హైస్కూల్‌లో పిఎంశ్రీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను సమగ్ర శిక్ష ఎపిసి చంద్రశేఖర్‌రావు మంగళవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కంప్యూటర్ ల్యాబ్‌ను, మధ్యాహ్న భోజనం అమలును పరిశీలించారు. చిట్టివలస జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఎన్ సూర్య నారాయణ, ఎం, రోజామణి, సిఆర్‌పి త్రినాథ్ పాల్గొన్నారు

మద్దిలో రాగులు కొనుగోలు కేంద్రం

ప్రజాశక్తి పద్మనాభం. మండలంలోని మద్ది రైతుభరోసా కేంద్రంలో రాగులు కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎంపిపి రాంబాబు ప్రారంభించారు. క్వింటా చోళ్లు(రాగులు)కు రూ. 4290 మద్దతు ధరనిచ్చిన ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. మండలంలో మద్ది, బికె.పాలెం, పద్మనాభం, కృష్ణాపురం, రెడ్డిపల్లి, పాండ్రంగి, అనంతవరం గ్రామాల్లో ఎక్కువగా రాగులు పండించే రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి అప్పలస్వామి, భీమిలి ఎడిఎ బొడ్డేపల్లి విజయప్రసాద్, ఎఒ బివి.చలం, నాయకులు నగేష్‌కుమార్, గిరి, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఐఎల్‌ఎ జిల్లా అధ్యక్షునిగా నరేష్

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : ఇండియన్ లాయర్స్ అసోసియేషన్(ఐఎల్‌ఎ) విశాఖ జిల్లా కమిటీ అధ్యక్షునిగా ఎడ్ల నరేష్ నియమించారు. మంగళవారం విజయవాడలో రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ మేరకు నరేష్‌ను నియమిస్తూ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించారు. నరేష్ నియామకంపై సీనియర్ న్యాయవాదులు పాక సత్యనారాయణ, కె.సురేష్ కుమార్ అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ సత్య రావు హర్షం వ్యక్తం చేశారు

ముందుగానే బిల్లు చెల్లించినా
తప్పని గ్యాస్ ధర పెంపు భారం

గ్యాస్ ఏజెన్సీ ఇచ్చిన బిల్లు

ప్రజాశక్తి- కొమ్మాది: కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలు పెంచకముందే గ్యాస్‌బండను బుక్‌చేసుకుని, ఆన్‌లైన్‌లో పూర్తి బిల్లు మొత్తాన్ని ముందుగానే చెల్లించినా, అదనంగా రూ.50 చెల్లించాలంటూ గ్యాస్ ఏజెన్సీ బిల్లు ఇవ్వడంపై వినియోగదారుడు ఆందోళన చెందుతున్నాడు. మధురవాడ శివశక్తినగర్‌కు చెందిన ఆర్‌వి.రమణ అనే గ్యాస్ వినియోగదారుడు ఈనెల 7న గ్యాస్ బుక్ చేసుకుని, ఆన్‌లైన్‌లో బిల్లు మొత్తాన్ని రూ.810 చెల్లించాడు. గ్యాస్ ధరలు పెంచకముందే ఇదంతా జరగ్గా, మంగళవారం స్థానిక దివ్యలక్ష్మి, హెచ్‌పిగ్యాస్ ఏజెన్సీ నుంచి గ్యాస్ డెలివరీ చేయగా, అప్పటికే బిల్లు చెల్లించినప్పటికీ, పెంచిన అదనపు ధర రూ.50 చెల్లించాలంటూ బిల్లు ఇవ్వడంపై వినియోగదారుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. కేంద్రం గ్యాస్‌ధర పెంచకముందే మొత్తం బిల్లు చెల్లింపులు చేసినా అదనపు భారం తనపై వేయడం సరికాదని అంటున్నాడు. దీనిపై సంబంధిత హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ డీలర్ హేమంత్, మేనేజర్ జివికె.రాజులను సంప్రదించగా, సిలెండర్ డెలివరీ రోజున ఉన్న ధరను వసూలు చేస్తామని, ఇదంతా ఆన్‌లైన్‌లో జరుగుతుందని, ఏజెన్సీకి సంబంధం లేదని అంటున్నారు.

శ్రీకృష్ణా కళాశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ నరసింగరావు

ప్రజాశక్తి -తగరపువలస :ఎయు విడుదల చేసిన డిగ్రీ ఫస్టియర్ సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు బిఎస్‌సి ఆనర్స్ (కెమిస్ట్రీ), బికామ్ ఆనర్స్ (కంప్యూటర్ అప్లికేషన్స్)లో ప్రతిభ కనబరిచినట్లు స్థానిక శ్రీకృష్ణా డిగ్రీ కళాశాల చైర్మన్ బి నరసింగరావు తెలిపారు. కాలేజీకి చెందిన దల్లి రామశ్రీను 9.05/10 పాయింట్లతో రెండో ర్యాంక్, డి సరస్వతి 8.85 పాయింట్లతో మూడో ర్యాంక్, డి వరలక్ష్మి 8.60 పాయింట్లతో ప్రతిభ చూపారన్నారు. 8, 9 పాయింట్లకు పైగా 50 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కాలేజీలో చైర్మన్ నరసింగరావు, ప్రిన్సిపల్ జె సతీష్ కుమార్, అధ్యాపకులు అభినందించారు.

పిఎఫ్, పెన్షన్ సమస్యలపై వినతి

ఎంపీ శ్రీభరత్‌కు వినతిపత్రంఅందిస్తున్న యూనియన్ నేతలు

ప్రజాశక్తి -గాజువాక :పిఎఫ్, పెన్షన్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భెల్, హెచ్‌పివిపి యూనిట్ గుర్తింపు యూనియన్ నేతలు మంగళవారం విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సర్వీసు రిజిస్టర్‌లో సంవత్సరం వివరాలు తప్పుగా నమోదు కావడంతో పిఎఫ్ సమస్య నెలకొందని, దీనిపై భెల్ యాజమాన్యం తగు రికార్డులు, ఆధారాలు సమర్పించినా, పిఎఫ్ కార్యాలయంలో సమస్య పరిష్కరించడం లేదని విన్నవించారు. అలాగే భెల్‌లోని అన్ని యూనిట్ల కార్మికులు హయ్యర్ పెన్షన్ అమలౌతున్నా, విశాఖ యూనిట్‌కు వర్తింపజేయక తిరస్కరించారని, ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై ఎంపీ శ్రీభరత్ స్పందిస్తూ, హయ్యర్ పెన్షన్‌కు సంబంధించి ఆధారాలను తనకు ఇవ్వాలని, సమస్య పరిష్కరిస్తానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ నేతలు సుబాకర్ సాహూ, బొండా బాబురావు, పివిఎస్ రాజు, కొల్లి దేముడు, బెక్కలి భాస్కరరావు, అల్లం వెంకటేశ్వరరావు, టిఎల్ నరసింహారావు, అప్పలరాజు లక్ష్మణరావు, పెన్సనర్లు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె.లోకనాథం
- ప్రజాచైతన్య యాత్రల సమస్యలపై ధర్నా, వినతి

మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం

ప్రజాశక్తి-ములగాడ : అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని 296, 388 జిఒల ప్రకారం ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్, ఉచిత వంటగ్యాస్ రాయితీ ఇవ్వాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె.లోకనాథం డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ములగాడ తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రజాచైతన్యయాత్రలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి ధర్నా నిర్వహించారు. పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడుతో కలిసి తహశీల్దార్ భుజంగరావుకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో చంద్రబాబు సిఎంగా టిడిపి హయాంలోనే 296, 388 జిఒల ద్వారా పేదలకు ఇళ్ల పట్టాలిచ్చి, రెండేళ్ల తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని, సంబంధిత జిఒ నేటికీ విడుదల చేయకపోవడంతో పట్టాల రిజిస్ట్రేషన్ జరగడం లేదన్నారు. ఉచిత వంటగ్యాస్ కొందరికే పరిమితమైందని, సూపర్‌సిక్స్ పథకాలు అమలు జరగడం లేదని మండిపడ్డారు. తక్షణం ఆయా సమస్యలను పరిష్కరించకుంటే సిపిఎం ఆధ్వర్యాన ప్రజాపోరాటాలు తప్పవని హెచ్చరించారు.

సిపిఎం నేతల వినతిపై తహశీల్దార్ భుజంగరావు స్పందిస్తూ, జిఒ 30 ప్రకారం 2019 అక్టోబర్‌కు ముందు ఇళ్లు నిర్మించుకున్న వారికి పట్టాలిస్తామన్నారు. 296, 388 జిఒల ఇళ్లపట్టాల సమస్యపై దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి, ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఉచితగ్యాస్ డబ్బులపై సివిల్ సప్లయ్ అధికారి పద్మ వివరణనిస్తూ, గ్యాస్ విడిపించిన రశీదు ఇస్తే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ధర్నాలో సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, నాయకులు ఆర్.లక్ష్మణ మూర్తి, కె.పెంటారావు, ఎన్ శ్రీనివాసరావు, పి రామారావు, కె.రమణ, ఆర్ విమల, పి. వరలక్ష్మి, బి.జగ్గునాయుడు పాల్గొన్నారు.

పెందుర్తి : అర్హులైన పేదలకు ఇళ్లపట్టాలివ్వాలని ఇప్పటికే నివాసముంటున్న స్థలాలకు రిజిస్ట్రేషన్ చేసి క్రమబద్ధీకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి గంగారావు అన్నారు. మంగళవారం ప్రజాచైతన్యయాత్ర సమస్యలపై పార్టీ గోపాలపట్నం జోన్ కమిటీ ఆధ్వర్యంలో పెందుర్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ, టిడిపి హయాంలో జారీచేసిన జిఒ 296, 388 ప్రకారం ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్, క్రమబద్ధీకరణ హామీ అమలు చేయాలన్నారు.జిఒ30 ప్రకారం అర్హులందరికీ పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.

పెందుర్తిలో తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నేతలు

కార్యక్రమంలో జిల్లాకమిటీ సభ్యులు బి.రమణి, బి వెంకట రావు, గోపాలపట్నం జోన్ కమిటీ సభ్యులు వెంకటలక్ష్మి, అనసూయ, బి అనంతలక్ష్మి, ప్రభుదేవా, ఈశ్వరరావు, ఎన్ రాజు, ఎం రాజు సరోజిని, సుహాసిని పాల్గొన్నారు.

సీతమ్మధార: పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మద్దిలపాలెం, కంచరపాలెం జోన్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం వద్ద జిఒ 30 ప్రకారం కొత్త పట్టాలు, 296, 388 జిఒల ప్రకారం పేదలకు ఇచ్చిన పట్టాలను రిజిస్ట్రేషన్ చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30ఏళ్లుగా ప్రభుత్వ పోరంబోకు, కొండవాలు, మురికివాడలు, రైల్వే, పోర్టు వంటి ప్రభుత్వ సంస్థల స్థలాల్లో నివాసముంటున్న వారికి పర్మినెంట్ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. వైసిపి నమ్మించి మోసగించిందని కూటమి ప్రభుత్వానికి పట్టం కడితే, ఇచ్చిన హామీలను తొమ్మిది నెలలైనా అమలు చేయలేదని మండిపడ్డారు.ధర్నాలో సిపిఎం మద్దిల పాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, జోన్ కమిటీ సభ్యులు యు.ఎస్.ఎన్. రాజు, జి.అప్పలరాజు, పి.వెంకటరావు, కె.కుమారి పాల్గొన్నారు.

పాఠశాలల విలీనం తగదు : యుటిఎఫ్

వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి -ఆనందపురం: విద్యాసంస్కరణల పేరిట పాఠశాలల విలీనం తగదని యుటిఎఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్ అంబేద్కర్ అన్నారు. పాఠశాలలు, విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలన్న యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పోరుబాటలో భాగంగా కుసులవాడ పంచాయతీ సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మి శివాజీలకు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ. సంస్కరణలతో విద్యారంగంలో దుష్పరిణామాలను అరికట్టాలని కోరారు. దీనిపై గ్రామస్థాయిలో విద్యా కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు విద్యాశాఖ అధికారులు, ఎమ్మెల్యేల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలన్నారు. పాఠశాలల విలీనంతో గ్రామీణ ప్రాంతాలలో తలెత్తే సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అరికట్టాల్సిన బాధ్యత గ్రామాల సర్పంచ్లు, విద్యాకమిటీ చైర్మన్లపై ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.అప్పన్నబాబు, నర్సమాంబ, స్రవంతి, భారతి పాల్గొన్నారు

శీలానగర్‌లో చలివేంద్రం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సురేంద్ర

ప్రజాశక్తి - గాజువాక : శీలానగర్ వెంకటేశ్వర కాలనీలో గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని గవర సంఘాన్ని కొనియాడారు.గాజువాక నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంలో గవరల కృషి, మద్దతు ఉందన్నారు. కార్యక్రమంలో గవర సంఘం నాయకులు, కేంద్ర గౌరీ సంఘం కార్యదర్శి బుద్ద లక్ష్మప్రారావు, ఆళ్ల రామప్రసాద్, పెంటకోట ఉమామహేశ్వరరావు, కాండ్రేగుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా కళారత్న పురస్కారాల ప్రదానం

ప్రజాశక్తి- సీతమ్మధార : రైటర్స్ అకాడమీ, లీడర్ దినపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో పౌరగ్రంథాలయంలో కళారత్న, ఉగాది పురస్కారాల ప్రదానం ఘనంగా జరిగింది. విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని పురస్కారాలను అందజేశారు. మ్యాజిక్ విభాగంలో బిఎస్.రెడ్డి, సంగీతం విభాగంలో ప్రొఫెసర్ కె.సరస్వతి విద్యార్థి విభాగంలో పాలగుమ్మి రాజగోపాల్,కళావిమర్శ పెయింటింగ్ విభాగంలో సుంకర చలపతిరావు, కల్చరల్ జర్నలిజం నత్యం రంగాలలో బిఆర్. విక్రమ్‌కుమార్, సాహిత్యంలో శిరేల సన్యాసిరావు, డాక్టర్ బండి సత్యనారాయణ, సంగీతంలో గుంటుకు వెంకటరావు, నృత్యంలో డాక్టర్ ఆముక్త మాల్యద, నాటకం విభాగంలో టి. హేమ వెంకటేశ్వరి, చిరుధాన్యాలతో చిత్రాలు రూపొందించిన మోకా విజయ్ కుమార్‌లకు ఎమ్మెల్యే గణబాబు, రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి.రమణమూర్తి సంయుక్తంగా అందజేశారు.

హాస్యావధాని దుర్గాప్రసాద్ వాఖ్యాతగా వ్యవహరించిన పురస్కారాల సభలో రైటర్స్ అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి మేడ మస్తాన్ రెడ్డి, నాంచారయ్య, కళాకారులు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గణబాబును ఘనంగా సత్కరించారు.

వ్యర్థాలతో ఇబ్బందులపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఎంవివి, ఎంకె పార్కు అపార్ట్‌మెంట్‌లోని సుమారు రెండు వేల నివాసిత కుటుంబాల వ్యర్థాలను నేరుగా ప్రధాన కాలువలో వదిలేయడం వల్ల పరిసర ప్రాంత నివాసితులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం జెడ్‌సి సింహాద్రి నాయుడు, ఎఎంహెచ్ఒ కిరణ్‌కుమార్‌తో కలిసి వార్డులో పర్యటించారు. ఎంవివి, ఎంకె అపార్ట్‌మెంట్ల నుంచి వెలువడే వ్యర్థాలతో ఇబ్బందులపై జెడ్‌సి స్పందిస్తూ, సంబంధిత యాజమాన్యాన్ని వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టకుంటే అవుట్‌లెట్‌ను మూసేస్తామని హెచ్చరించారు. పర్యటనలో వార్డు అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు దాలయ్య, పివియస్ మూర్తి, జాన్ రమేష్, కడుపట్ల శ్రీను, రవి, రాము, శానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, సానిటరీ సచివాలయ సిబ్బంది నీలిమ, లలిత కుమారి, సంధ్య, భరతుడు, రమణ మూర్తి, శ్రీను పాల్గొన్నారు.

బిఎన్ఆర్ ఆశయసాధనకు కృషి

నర్సింగరావుకు నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు, అభిమానులు

ప్రజాశక్తి- సీతమ్మధార : సిపిఎం నేత బొట్టా నర్సింగరావు ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని ఆ పార్టీ అక్కయ్యపాలెం జోన్ నాయకులు రాజు అన్నారు. మంగళవారం జివిఎంసి 45వ వార్డు ఎస్ఎస్ఎన్ నగర్ కాలనీలో బొట్టా నర్సింగరావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు, బిఎన్ఆర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జె.అప్పలరాజు, గౌరీష్, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణలో అయోమయం

★ పరిహారం కింద టిడిఆర్ బాండ్లు ఇస్తామంటున్న ప్రభుత్వం
★ వద్దంటున్న నిర్వాసితులు
★ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారానికి డిమాండ్
★ గ్రామసభల్లో తీవ్ర వ్యతిరేకత
★ ప్రభుత్వం, ఎమ్మెల్యే తీరుపై మండిపాటు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్

అనకాపల్లి-అచ్యుతాపురం రహదారి విస్తరణ అయోమయంలో పడింది. నిర్వాసితులకు పరిహారం ఇచ్చే విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరే ఇందుకు కారణంగా కనిపిస్తోంది. నగదు రూపంలో పరిహారం ఇవ్వాలని నిర్వాసితులు కోరుతుండగా, టిడిఆర్ బాండ్లు ఇచ్చి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. ప్రభుత్వ వైఖరిపై గ్రామసభల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో రోడ్డు విస్తరణ గందరగోళంలో పడింది.

అనకాపల్లి-అచ్యుతాపురం ప్రధాన రహదారి విస్తరణ అనేది అత్యంత ఆవశ్యకం. ఎస్ఇజెడ్ పరిశ్రమల కారణంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కావడంతో ఆ మేరకు విస్తరణ తప్పనిసరి. ఇందు కోసం గత ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూమిని కూడా సేకరించింది. 2020లో ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ ప్రకటన జారీ చేయడంతో మొదలెట్టిన ప్రక్రియ అనేక దశలు దాటింది. నిర్వాసితులు రైతులతో చర్చించిన పిదప ఎట్టకేలకు అంగీకారం కుదిరింది. ఈ భూసేకరణ కారణంగా అనకాపల్లిలో దక్షిణం, మునగపాక మండలంలోని జేపీ అగ్రహారం, నాగులపల్లి, తిమ్మరాజుపేట, తోటాడ, మునగపాక, అచ్యుతాపురం మండలంలోని చోడపల్లి, కొండకర్ల, హరిపాలెం, తిమ్మరాజుపేట, దుప్పుతూరు గ్రామాల్లో భూములు, ఇళ్లు, షాపులు, ఇతర నిర్మాణాలు కోల్పోతున్నారు. 11 గ్రామాల్లో 1,546 మంది వరకు నిర్వాసితులు ఉన్నట్లు లెక్క తేల్చారు. మొత్తం 21.34 ఎకరాల భూమిని గత ప్రభుత్వం సేకరించింది. 587 వరకు ఇళ్లు రోడ్డు విస్తరణలో పోతున్నాయి. ఈ మేరకు అప్పటి ప్రభుత్వం వారందరికీ 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లించేందుకు అంగీకరించింది.

అయితే ప్రభుత్వం మారడంతో అక్కడ సీన్ కూడా మారిపోయింది. భూ సేకరణ చట్టం ప్రకారం నేరుగా పరిహారం చెల్లించడం కాకుండా విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజినల్ డెవలప్‌మెంట్ అథారిటీ (విఎంఆర్‌డిఎ) పేరిట టిడిఆర్ బాండ్లను నిర్వాసితులకు కట్టబెట్టేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం పూనుకుంది. దీనికి స్థానిక ఎమ్మెల్యేలు కూడా వత్తాసు పలికారు. యలమంచిలి ఎమ్మెల్యే నిర్వాసితులను ఒప్పించే ప్రయత్నం చేసినా వారు ససేమిరా అనడంతో చేసిది లేక నిర్వాసితులను ఒప్పించే బాధ్యత అధికారులకు అప్పగించారు. ఈ క్రమంలో గ్రామాల్లో ఆర్‌డిఒ ఆధ్వర్యాన గ్రామ సభలు నిర్వహిస్తూ... 'ప్రభుత్వం వద్ద నిధులు లేవు, టిడిఆర్ బాండ్ల వల్ల నాలుగు రెట్లు పరిహారం వస్తుంది' అని నిర్వాసితులను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఎక్కడ కూడా గ్రామసభల్లో సానుకూలత కనిపించడం లేదు. డిడిఆర్ బాండ్లు నగదు రూపంలో మార్చుకోవడం కష్టతరం కానుందని నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారమే తమకు నగదు రూపంలో తక్షణ పరిహారం కావాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తూ ఆందోళనలు కూడా చేస్తున్నారు. అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు విస్తరణ నిర్వాసితుల సంఘం పేరుతో పోరాటం చేస్తుండగా, వారికి వామపక్ష నేతలు అండగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్వాసితుల డిమాండ్‌ను తొక్కిపెట్టి విస్తరణకు ముందుకెళ్తుందా? లేదంటే వారి డిమాండ్‌ను నెరవేర్చి సానుకూలతతో విస్తరణ పనులను చేపడుతుందా? అనేది వేచిచూడాలి.

విస్తరణ చేయనున్న అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు

ప్రభుత్వ తీరు సరికాదు

గత ప్రభుత్వం ప్రక్రియ మొత్తం పూర్తిచేసి పరిహారం ఇచ్చేందుకు సిద్ధమైంది. మళ్లీ కూటమి ప్రభుత్వం టిడిఆర్ బాండ్లు పేరిట నిర్వాసితులను ఆందోళనకు గురి చేయడం సరికాదు. ఎప్పుడో వచ్చే డబ్బులు కన్నా తక్షణ సాయం పేదలకు అవసరం. గత ప్రభుత్వ సమయంలో ఉన్న డబ్బులు ప్రభుత్వం మారడంతో ఎక్కడికి పోతాయి. పారిశ్రామిక ప్రాంత అభివృద్ధిలో సానుకూలతో ముందుకెళుతూ నిర్వాసితుల డిమాండ్‌ను నెరవేర్చాలి. లేకుంటే వామపక్షాలు వారి పక్షాన ఆందోళనలు చేస్తాయి.

- రొంగలి రాము, నిర్వాసితుల సంఘం కన్వీనర్

నినాదాలు చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

ఉపాధి హామీ వేతన బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని ఉపాధి హామీ కార్మికులకు రూ.2 కోట్లు మేరకు వేతన బకాయిలు ఉన్నాయని, ఆ మొత్తం తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని రావాడ పంచాయతీ రేఖవానిపాలెం గ్రామంలో పని ప్రదేశంలో సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని, ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని, కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజు వేతనం రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేసిన పనులకు మండలంలో రెండు కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించక పోవడంతో కూలీలు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్లుకు బిల్లులు ముందు చెల్లించి, ఆ తరువాత కూలీలకు వేతనాలు చెల్లిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షకీలా బేగం, అని మునిసా, భారతి, సోమలమ్మ, లక్ష్మి, ఆలీ, మదీనా, రమణి మునిసా తదితరులు పాల్గొన్నారు.

పట్టణ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. పట్టణ సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గవరపాలెంలోని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు నివాసంలో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ చూసినా కుక్కలు, దోమలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛమైన తాగునీటిని కూడా ప్రజలు అందించడం లేదన్నారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు బొడ్డేడ అప్పారావు, బొట్ట చిన్ని యాదవ్, ఆళ్ల ప్రవీణ్ కుమార్, కొల్లి చిన్న అప్పారావు, కే మంగరాజు, బొబ్బిలి గోవిందరాజు, ఆడారి బుచ్చిరాము, బొడ్డు సోమరాజు, వాసుపల్లి తాతయ్యలు, కుంచా చిన్ను, ముగ బర్నికాన సూరిబాబు, వెంకటరావు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆస్పత్రి వద్ద మంగళవారం సాయి రాజా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరం జరిగింది. నేత్ర పరీక్షల అనంతరం 29 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించి వారిని కేటరాక్ట్ సర్జరీ కోసం విశాఖపట్నం నాయుడు తోట వద్ద ఉన్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి పంపించామని రాజా ఆప్టికల్స్ కంటి ఆస్పత్రి అధినేత పూసర్ల రాజా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా టెరిజియం, కేటరాక్ట్ ఆపరేషన్లు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో నిర్వహించి తీసుకువస్తామని తెలిపారు. తమ ట్రస్ట్ సహకారంతో అతి తక్కువ ధరలకు కళ్ళజోళ్ళు అందజేస్తామన్నారు. తమ గ్రామాలలో కానీ, ఏరియాలలో గాని ఎక్కడైనా ఉచిత కంటి పరీక్ష శిబిరాలు నిర్వహించాలనుకుంటే 9032223330 నెంబర్‌కు సంప్రదించాలని పూసర్ల రాజా కోరారు.

డైట్‌లో ఘనంగా వీడ్కోలు దినోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఫేర్వెల్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ హాజరై మాట్లాడారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ రంగంలో వస్తున్న గ్రీన్ ఎనర్జీ, రెన్యువల్ ఎనర్జీ సోర్సెస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి నూతన సాంకేతిక ఆవిష్కరణలను అర్థం చేసుకోవాలని సూచించారు. విద్యుత్తును పొదుపుగా వినియోగించడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చునని తెలియజేశారు. ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సమర్పించిన పరిశోధన పత్రాల సమాహారంగా పీర్ - 2025 అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైకుంఠరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్ ప్రసాద్ రెడ్డి, డీన్ అకాడమిక్స్ కృష్ణ నాగు, ఎలక్ట్రికల్ విభాగాధిపతి డాక్టర్ గోపాలమ్మ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివిధ కమిటీలకు నూతనంగా ఎన్నికైన నాయకులు

కాంగ్రెస్ కార్యవర్గాల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి న్యూ కాలనీ రోటరీ హాల్లో మంగళవారం అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు 26, మండల కాంగ్రెస్ అధ్యక్షులు 25 మంది, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నలుగురు చేత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల సుబ్బన్న ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సుబ్బన్న మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రత్యామ్నాయమని చెప్పారు. షర్మిలా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు పిఎస్.దత్తు, అనకాపల్లి అసెంబ్లీ కోఆర్డినేటర్ ఎమ్.కోటేశ్వరరావు, ఎలమంచిలి అసెంబ్లీ కోఆర్డినేటర్ టి.ఆనంతరావు, మాడుగుల అసెంబ్లీ కోఆర్డినేటర్ పి.కొండలరావు, పాయకరావుపేట అసెంబ్లీ కోఆర్డినేటర్ ఎం.చక్రవర్తి, నర్సీపట్నం అసెంబ్లీ కోఆర్డినేటర్ కె.చిన్నబాబు, జిల్లా అసంఘటిత రంగ ఉద్యోగుల కాంగ్రెస్ అధ్యక్షులు వి.రాము, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బి.కిషోర్, మాడుగుల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.

11న జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 11న మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక గుండాల జంక్షన్ వద్ద ఉన్న ఎస్ఆర్.శంకరన్ మీటింగు కాంప్లెక్స్ నందు వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బిసి నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

టిడిఆర్ బాండ్లు వద్దు

- నగదు రూపంలోనే పరిహారం అందజేయాలి
- తిమ్మరాజుపేట గ్రామసభలో స్పష్టం చేసిన నిర్వాసితులు
- అనంతరం ర్యాలీ, రాస్తారోకో

ప్రజాశక్తి-మునగపాక

తమకు టిడిఆర్ బాండ్లు వద్దని, నగదు రూపంలోనే పరిహారం చెల్లించాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. మండలంలోని తిమ్మరాజుపేట గ్రామ సచివాలయంలో మంగళవారం నిర్వాసితులతో విఎంఆర్డిఏ, రెవిన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. రహదారి విస్తరణకు నిర్వాసితులు సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతుండగా, నిర్వాసితులు ప్రసంగానికి అడ్డు తగిలారు. టిడిఆర్ ప్రస్తావన కాకుండా వేరే ప్రస్తావన (నగదు విషయమై) మాట్లాడాలని నిర్వాసితులు స్పష్టం చేశారు. తమ ఖాతాలలో నేరుగా నగదును చెల్లిస్తేనే రోడ్డు విస్తరణకు సహకరిస్తామని, లేకుంటే రోడ్డు విస్తరణ జరిగేది లేదని ముక్తకంఠంతో తెగేసి చెప్పారు. సమావేశం మధ్యలోనే నిర్వాసితులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చేసేది లేక విఎంఆర్డిఏ అధికారులు, డిటి శ్రేష్ కుమార్, వెనుదిరిగారు. అనంతరం నిర్వాసితులు సచివాలయం నుండి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు కర్రి అప్పారావు, ఎస్.బ్రహ్మాజీ, భీమరశెట్టి శ్రీనివాసరావు, కాండ్రేగుల జగన్, సరిస శివ, జంపన సాయి, శరగడం శ్రీను, బొడ్డేడ రాము, శరగడం మహాలక్ష్మి నాయుడు, సూరిశెట్టి ముసలినాయుడు, శరగడం అప్పల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మరాజుపేట వద్ద రాస్తారోకో చేస్తున్న నిర్వాసితులు

బైపాస్‌లో జాతీయ జెండాను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జాతీయ రహదారి బైపాస్ రోడ్డు వద్ద భారత జాతీయ పతాకాన్ని తక్షణమే పునరుద్ధరించాలని సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్ల నాగభూషణం కోరారు. నూతన జిల్లాగా ఏర్పాటైన సందర్భంగా అనకాపల్లి జిల్లా ప్రతిష్టను పెంపొందించాలన్న ఉద్దేశంతో నాటి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బివి.సత్యవతి, అప్పటి కలెక్టర్ రవి పటాన్‌శెట్టి అనకాపల్లి విశాఖ రహదారి బైపాస్ రోడ్ జంక్షన్లో అనకాపల్లి జిల్లా ప్రధాన ముఖ ద్వారం వద్ద జాతీయ జెండాను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు చాలా కాలం నుండి జాతీయ పతాకం కన్పించలేదని, వెంటనే పునరుద్ధరించాలని కోరారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

అభివృద్ధి, సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-చోడవరం : కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు అన్నారు. చోడవరంలోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రోలుగుంట, బుచ్చయ్యపేట, రావికమతం మండల కేంద్రాల్లో ఉన్న కేజీబీవీ పాఠశాలలకు రూ.5 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. రోలుగుంటకు ఒక కోటి 64 లక్షల 6000 రూపాయలు, బుచ్చయ్యపేటకు ఒక కోటి 64 లక్షల 13 వేల రూపాయలు, రావికమతంకు ఒక కోటి 64 లక్షల 5000 రూపాయలు మంజూరు చేయించినట్లు చెప్పారు. రోలుగుంట నుండి వడ్డాది వరకు బిటి రోడ్డు మరమ్మత పనులు జరుగుతున్నాయని, వడ్డాది నుండి గంధవరం వరకు త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. చోడవరంలో అసంపూర్తిగా ఉన్న తహశీల్దారు కార్యాలయం నిర్మాణానికి కోటి 60 లక్షల రూపాయలు మంజూరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, రోలుగుంట టిడిపి నాయకులు గుమ్ములూరు చంద్రమౌళి, రాజాన కొండనాయుడు, మాజీ జడ్పిటిసి కనిశెట్టి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కాలేజీలో చేర్పించాలని ప్రచారం

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-2026 సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ఆ కళాశాల అధ్యాపకులు మంగళవారం ముకుందపురం, ఆర్.భీమవరం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పది మంది విద్యార్థులు వడ్డాది కళాశాలలో ప్రవేశం పొందేందుకు సుముఖం వ్యక్తం చేసినట్లు వడ్డాది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వైవిఎల్ అన్నపూర్ణ తెలిపారు. కళాశాల అధ్యాపకులు టీమ్‌గా ఏర్పడి రోజుకొక గ్రామం పర్యటన చేసి విద్యార్థులకు ప్రభుత్వ కళాశాల పట్ల మక్కువ పెంచుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం కళాశాలలో చేరే వారికి పాఠ్య పుస్తకాలు, నోట్స్ పుస్తకాలు, బ్యాగ్, మధ్యాహ్నం భోజనం వసతులు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల హిందీ అధ్యాపకులు ఇ.నరసింహ మూర్తి, కామర్స్ అధ్యాపకులు శ్రీనివాస్, ముత్యాలమ్మ, నారిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : అనకాపల్లి పట్టణంలోని ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను ట్రాఫిక్ పోలీసులు మంగళవారం తొలగించారు. ట్రాఫిక్ సిఐ ఎం.వెంకటనారాయణ, ఎస్ఐలు డి.శేఖరం, రషీద్, సిబ్బంది అనకాపల్లి జీవీఎంసీ సిబ్బంది సహాయంలో వీటిని తొలగించారు. ఆక్రమణదారులపై టెనెన్సీ యాక్ట్ కేసులు నమోదు చేశారు.

బంగారు మెట్టలో విషాదఛాయలు

- గుండెపోటుతో ఇద్దరు మృతి

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్య పేట మండలం బంగారుమెట్ట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వేర్వేరు ప్రాంతాల్లో గుండెపోటుతో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విశ్వబ్రాహ్మణ సామాజిక తరగతికి చెందిన నక్క లక్ష్మీనారాయణ (48) కొన్ని నెలలుగా విశాఖపట్నంలో కార్పెంటర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. లక్ష్మీనారాయణ రోజు లాగే మంగళవారం క్యారేజ్ పట్టుకొని విశాఖపట్నం రుషికొండ బీచ్ వద్దకు పని బయలుదేరాడు. మార్గమధ్యలో గుండె నొప్పి వచ్చి అకస్మాత్తుగా అక్కడికక్కడే కుప్పకూలిపోయి మృతి చెందారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన మెరుగు శ్రీను (28) పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శ్రీను అరకులో పెయింటింగ్ పనులు చేస్తుండగా అకస్మాత్తుగా గుండెనొప్పి వచ్చింది. తోటి వర్కర్లు శ్రీనును హాస్పిటల్‌కి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో మృతి చెందాడు. లక్ష్మీనారాయణకు భార్య ఈశ్వరమ్మ ఇద్దరు కుమార్తెలు ఉండగా, శ్రీనుకి భార్య ఉన్నారు. ఒకే గ్రామంలో ఇద్దరు వ్యక్తులు గుండెపోటుతో ఒకే రోజు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

22న మున్సిపల్ చైర్‌పర్సన్‌పై బలపరీక్ష

- కోరం సరిపోవాలంటే 17 మంది హాజరు తప్పనిసరి
- 25 మంది కౌన్సిలర్లతో పాటు ఎమ్మెల్యేకు ఓటు హక్కు

ప్రజాశక్తి-యలమంచిలి

యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారిపై వైసీపీ సభ్యులు 18 మంది సంతకాలు చేసి ప్రకటించిన అవిశ్వాసం నోటీసుపై కలెక్టర్ స్పందించారు. ఈ నెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు 26 మందికి నోటీసులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వైసిపి నుండి బిజెపిలో చేరిన మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారిపై ఎన్నికైన 25 మంది కౌన్సిలర్లలో 18 మంది సంతకాలు చేసి అవిశ్వాసం ప్రకటిస్తూ మార్చి 26వ తేదీన కలెక్టర్, ఆర్‌డిఒ, కమిషనర్‌లకు నోటీసు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ నోటీసును పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంతకాలు సరైనవో కావో పరిశీలించిన అనంతరం నిర్ధారించుకొని మున్సిపల్ చట్టం సెక్షన్ 46 ఆఫ్ ఏపి మున్సిపల్ ఏక్ట్ 1965 ప్రకారం కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కలెక్టర్ నిర్ణయించిన ప్రకారం అవిశ్వాసంపై ఈ నెల 22న కౌన్సిల్ సమావేశం జరగాలంటే రెండింట మూడొంతులు సభ్యులు హాజరు కావలసి ఉంది. అంటే ఎన్నికైన సభ్యులు 25 మందిలో కనీసం 17 మంది సభ్యులు హాజరైతేనే కోరం ఉన్నట్లు లెక్కిస్తారు.

అయితే సంతకాలు చేసిన 18 మందిలో ఎంతవరకు నిలబడతారన్న అనుమానం వైసిపి సభ్యుల్ని పీడిస్తోంది. ఎక్స్ అఫీషియో మెంబరైన ఎమ్మెల్యే కూడా అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఉంటారనేది జగమెరిగిన సత్యం. పోనీ ఉన్న వైసిపి కౌన్సిలర్లలో ఎవరైనా చైర్‌పర్సన్‌కి పోటీ పడుతున్నారా? అంటే అదీలేదు. మరో పదినెలల పదవికోసం పరువు తీసుకోవడం ఎందుకని ఎవరూ ముందుకు రాని పరిస్థితి నెలకొంది. మున్సిపల్ ఎన్నికలు ఆర్నెల్లు ముందస్తుకు జూన్‌లోనే వెళ్లడానికి మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ ఇప్పటికే ప్రకటించారు. పార్టీ పరంగా బలం ఉన్నప్పటికీ పరిస్థితులు కారణంగా చెల్లా చెదురైన మున్సిపల్ కౌన్సిలర్లు ఓ తాటిపైకి తీసుకురావడంలో వైసిపి మాజీ ఎమ్మెల్యే రమణమూర్తిరాజు విజయం సాధించారో లేదో తెలియాలంటే 22 తేదీ వరకూ వేచి చూడాల్సిందే. ఇక్కడ మరో విశేషం ఏమిటంటే చైర్‌పర్సన్‌కు రమాకుమారితో పోటీపడిన 1వ వార్డు కౌన్సిలర్ కర్రి లక్ష్మి ప్రస్తుతం తెలుగుదేశంలో చేరారు.

పురంధేశ్వరి సమక్షంలో బిజెపిలో చేరిన రమాకుమారి (ఫైల్ ఫోటో)

కఠిన చర్యలతోనే గంజాయి కట్టడి

- సమాచారం తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాలి
- జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎస్‌పి, వివిధ శాఖల అధికారులు

ప్రజాశక్తి-అనకాపల్లి

కఠినమైన చర్యలు తీసుకోవడం ద్వారానే గంజాయిని కట్టడి చేయొచ్చని కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. గంజాయికి సంబంధించిన సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నంబరు 1972కు వెంటనే తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టరు అధ్యక్షతన ఎస్‌పి తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో పోలీస్, సెబ్, ఆర్‌టిసి, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, కోస్ట్ గార్డ్, మెరైన్, జీఆర్పీ, మత్స్య శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ కమిటీలో గల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గంజాయి రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలని కోరారు. పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని, విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు.

ఎస్‌పి తుహిన్ సిన్హా మాట్లాడుతూ గంజాయి నిరోధానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పోలీసు, ఎక్సైజ్ శాఖలు తనిఖీలు నిర్వహించి రోజువారీగా కేసులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. తాటిపర్తి, కోనాం, డౌనూరు, భీమవరం, శ్రీరాంపురంలలో శాశ్వత చెక్ పోస్ట్‌లు, 38 వాహన తనిఖీ పాయింట్లు ఏర్పాటు చేసి నిరంతర నిఘా, సిసి కెమెరాలతో పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. రైల్వేల ద్వారా ఎక్కువగా రవాణా జరుగుతుందని, ఏజెన్సీ ప్రాంతాలనుండి వచ్చే రైళ్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఎన్‌టిఆర్ జిల్లా ఆసుపత్రిలో 15 బెడ్స్‌తో రి-అడిక్షను సెంటరు ఏర్పాటు చేశామని, మత్తుకు అలవాటుపడిన వారికి చికిత్స అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు 42 కేసుల్లో 178 నిందితులను గుర్తించామని, వీరిలో 132 మందిని అరెస్టు చేశామని, ఇద్దరిపై పిడి యాక్ట్ నమోదు ప్రక్రియ ప్రారంభించామని, 3090 కేజీల గంజాయి, 53 వాహనాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్‌పి ఎం.దేవప్రసాద్, ఆర్‌డిఒలు వి.వి.రమణ, షేక్ ఆయిషా, ఎన్డిపిస్ సెల్ ఇన్‌స్పెక్టరు గఫూర్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.రాజేశ్వరి, డ్రగ్ కంట్రోల్ సహాయ సంచాలకులు ఎస్.విజయ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు, జిల్లా ప్రజారవాణాధకారి కె.పద్మావతి, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

వలస కార్మికుడు మృతిపై విచారణ చేపట్టాలి

- అతని కుటుంబాన్ని ఆదుకోవాలి
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాము

మంగురాం (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి-అచ్యుతాపురం : వలస కార్మికుడు మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని, మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అచ్యుతాపురం ఎస్ఈజెడ్ క్రిస్టల్ ఫార్మా కంపెనీలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మంగురాం తపెయ్ (32) ఈ నెల ఒకటో తేదీన పనిచేస్తుండగా కళ్ళు తిరిగి అస్వస్థతకు గురయ్యాడని తెలిపారు. అతన్ని అచ్యుతాపురం స్టార్‌జెన్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేసి పంపించేశారని, మరింత ఆరోగ్యం క్షీణించడంతో మళ్లీ స్టార్‌జెన్ ఆసుపత్రిలో చేర్చారని, అక్కడ తగ్గకపోవడంతో కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అక్కడ 24 గంటలు గడిచిన తరువాత మరింత క్షీణించడంతో కెజిహెచ్‌కి తరలించారని, అక్కడ పరిస్థితి విషమించి సోమవారం రాత్రి మృతి చెందారని పేర్కొన్నారు. వలస కార్మికుడు అస్వస్థతకు గురికావడంపై విచారణ చేయాలని, ఆయన కుటుంబాన్ని పరిశ్రమ యాజమాన్యం, ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

నేటి ప్రజా దర్బార్‌ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-కె.కోటపాడు : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి నిర్వహించు ప్రజా దర్బార్‌ను విజయవంతం చేయాలని ఎంపీడీవో సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యలపై నిర్వహించు ప్రజా దర్బారు కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రజాదర్బార్లో విన్నవించుకోవచ్చని తెలిపారు.

కమ్యూనికేషన్ స్కిల్స్‌తో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-సబ్బవరం : విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే ఉపాధి అవకాశాలు మెండుగా పొందవచ్చునని శాసన మండలి ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన 17వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకునేందుకు ప్రత్యేకమైన స్కిల్స్, నవీకరణ అయిన భాషా భావజాలాన్ని నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్బవరం గ్రామ సర్పంచ్ డి.ప్రసాదరావు, మామిడి శంకర్‌రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సీతాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల నుంచి క్రీడారంగంలో అద్భుతమైన ప్రగతి సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు.

మాజీ సర్పంచ్ రవికి పరామర్శ

ప్రజాశక్తి-మునగపాక : మండలంలోని వాడ్రాపల్లి మాజీ సర్పంచ్ మళ్ల నరసింహమూర్తి (రవి)ని వైకాపా రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ మంగళవారం పరామర్శించారు. రవి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా అతని నివాసానికి ప్రసాద్ వెళ్లి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పెతకంశెట్టి రామజోగి నాయుడు, బొడ్డేడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బిసి రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : బీసీ, ఈ-బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బ్యాంకర్ల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం.వి.సువర్ణరాజు మాట్లాడుతూ దేవరాపల్లి మండలానికి 91 యూనిట్లు మంజూరు కాగా, ఆన్‌లైన్ ద్వారా 816 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. బ్యాంకర్ల సమ్మతితో రుణాలు మంజూరైన వారికి త్వరలోనే సమాచారం అందజేస్తామని చెప్పారు. టైలరింగ్ యూనిట్‌కి సంబంధించి 483 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు.

ఇంటర్వ్యూలకు పెద్ద సంఖ్యలో హాజరైన దరఖాస్తుదారులు

రాజయ్యపేటలో ..

కారిడార్ రోడ్డు పనులు అడ్డగింత

-ముందుగా పరిహారం చెల్లించాలని ఆందోళన-అధికారులను నిలదీసిన బాధితులు

ఆందోళన చేస్తున్న మత్స్యకారులు,నాయకులు

అధికారులను ప్రశ్నిస్తున్న అప్పలరాజు

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని రాజయ్యపేటలో వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం చేపడుతున్న రోడ్డు పనులను సాగుదారులు అడ్డుకున్నారు. పరిశ్రమల స్థాపన కోసం మౌలిక వసతులు కల్పనలో భాగంగా రోడ్డు పనులు జరుగుతున్నాయి. రాజయ్యపేటలో మంగళవారం సర్వే నెంబర్ 290లో గల భూముల్లోనూ, డి పట్టా భూముల్లో యంత్రాలతో జీడి చెట్లను తొలగించి రోడ్డు పనులు చేస్తుండగా, తెలుసుకున్న సాగుదారులు వెంటనే పని ప్రదేశానికి చేరుకుని పనులను అడ్డగించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు సాగుదారులకు మద్దతుగా నిలిచారు. సాగు భూములకు పరిహారం చెల్లించే వరకు పనులు చేపట్టొద్దని, అదేవిధంగా డి పట్టాల్లో ఉన్న జీడి చెట్లకు పరిహారం చెల్లించాలని, ప్రస్తుతం జీడి తోటలు పిక్కలతో ఉన్నాయని, పిక్కల ఫల సాయం పొందే వరకు రెండు నెలలు గడువు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. రోడ్డు పనులు అడ్డగించడంతో, తహసిల్దార్ నరసింహమూర్తి, సిఐలు కుమారస్వామి, రామకృష్ణ సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. సాగుదారులతో మాట్లాడారు. అధికారులు, సాగుదారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పరిహారం చెల్లించే వరకు పనులు చేపట్టవద్దని సాగుదారులు ముక్తకంఠంతో తేల్చి చెప్పారు.

దీంతో తహసిల్దార్ నరసింహమూర్తి పనులను నిలుపుదల చేయించారు. బుధవారం సర్వే చేపట్టి సాగుదారులను గుర్తిస్తామని, డి పట్టాదారులు జీడి పిక్కల ఫలసాయం పొందేందుకు కోరిన విధంగా గడువు ఇచ్చేందుకు గాను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తహసిల్దార్ నరసింహమూర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఎం మహేష్ బాబు, ఎంపీటీసీ సభ్యులు పిక్కి సత్తియ్య, మత్స్యకార నాయకులు పిక్కి కోదండరావు,గొడ్డ రాజు, చోడిపల్లి రాజు, గోసల అంజి, మైలపల్లి బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

సరుకులు, ఆర్థిక సాయం అందజేస్తున్న దాతలు

కల్లు గీత కార్మికునికి సాయం

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు శ్రీను ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారిపడి గాయపడ్డాడు. ఈ మేరకు మంగళవారం నక్కపల్లి కి చెందిన మేడేటి శంకర్ కక్కిరాల సురేష్, అల్లాడ శ్రీనివాస్, ముద్దా త్రినాథ్‌లు గాయపడ్డ శ్రీనును పరామర్శించారు. నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని అందించారు. దాతలు ముందుకు వచ్చి గాయపడ్డ శ్రీను కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు..

శ్రీను కుటుంబాన్ని ఆదుకుంటాం

నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు శ్రీను కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ తరపున అన్ని విధాలా ఆదుకుంటామని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. కల్లు గీత కార్మికుడు శ్రీను ఇటీవల చెట్టు పైనుండి జారిపడి గాయపడ్డాడు. మంగళవారం గాయపడ్డ బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, హోం మంత్రి అనిత తో మాట్లాడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అదే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత వెలగా శ్రీను పాల్గొన్నారు.

కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

ఉపమాకలో శివపార్వతుల కల్యాణం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఉపమాక (లక్ష్మణే శ్వరస్వామి దేవస్థానం) శివాలయంలో శివ పార్వతుల వార్షిక కల్యాణోత్సవాలు మంగళవారం ఉదయం అంకురార్పణతో ఘనంగా ప్రారంభమయ్యాయి. శివాలయం అర్చకులు మహేష్, వేద పండితులు భగవాన్ శర్మ, పండు శర్మ ఆధ్వర్యంలో అంకురార్పణ, హోమాలు, ధ్వజా రోహణం, వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.నక్కపల్లిలో మైలవరపు భట్ల జోగారావు ఇంటి వద్ద నిర్వహించిన ఎదురు సన్నాహమహోత్సవం వైభవంగా జరిగింది. ప్రముఖ వేదపండితురాలు, డాక్టర్ గొట్టుముక్కల గాయత్రి దేవి పవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టు కున్నాయి. వెంకన్న ఆలయ మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో ఆలయం వద్ద ఏర్పాట్లు చేశారు.

జల్ జీవన్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-హుకుంపేట: మండలంలోని సూకూరు గ్రామపంచాయతీ గొందురు గ్రామంలో జల జీవన్ మిషన్ పథకం ద్వారా మంచి నీళ్లు అందించుటకు పనులను మంగళ వారం స్థానిక సర్పంచ్ ధనసాని సత్యవతి ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గొందురు గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా 13లక్షల రూపాయలు నిధులు మంజూరు య్యాయని తెలిపారు. ప్రతీ ఇంటింటికి కొళాయి ద్వారా మంచినీళ్లు అందిస్తామన్నారు.

నర్సీపట్నంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న పద్మావతి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో రెండో రోజు మంగళవారం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టారు. నర్సీపట్నం మున్సిపాలిటీ 16వ వార్డు శారదానగర్ రెండు పనులకు రూ.21.02 లక్షలు, 21వ వార్డులో మూడు పనులకు రూ.10.09 లక్షలు, వెంకునాయుడుపేట 22వ వార్డులో రూ.7.68లక్షలతో ఒక పనులకు, 23వ వార్డు బొంతు వీధి 23వ వార్డులో రూ.21.52లక్షలతో మూడు పనులకు మొత్తం రూ.60.31లక్షలతో తొమ్మిది వర్కులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డుల్లో సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించేందుకు వెంటనే అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం పద్మావతి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో గత 8 నెలల్లో రూ.20 కోట్ల మేర పనులు చేపట్టిన ఘనత స్పీకర్ అయ్యన్నపాత్రుడుకే దక్కుతుందన్నారు. శంకుస్థాపన చేసిన నాలుగు వార్డులకు 8 నెలలలో సుమారు రూ.1.38 కోట్లు సభాపతి అయ్యన్నపాత్రుడు మంజూరు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ఇన్‌చార్జ్ నాగేంద్ర రాజు, 21వ వార్డు ఇన్‌చార్జ్ జాలుమూరి రాజ్‌కుమార్, 22వ వార్డు కౌన్సిలర్ పెదిరెడ్ల దివ్య, 23వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ల చంద్రిక, టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎపిఒ

ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇస్తున్న ఎపిఒ

ప్రజాశక్తి- మాడుగుల:మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఏపీవో మురళీకృష్ణ మంగళవారం పరిశీలించారు. ఈ క్రమంలో ఒమ్మలి గ్రామంలో లక్ష్మీ చెరువు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు పని చేయాలన్నారు. కొలతలు ప్రకారమే పని చేస్తే పని తగ్గ వేతనం అందజేయడం జరుగుతుందన్నారు. ఎండ దెబ్బ తగలకుండా టెంట్లు లేక పోవడంతో పందిర్లు వేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకరి సింహాచలంనాయుడు, నేమాని మహాలక్ష్మి, అక్కిరెడ్డి కోటేశ్వరరావు, పెదరావు, గ్రామపెద్దలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-నర్సీపట్నం రూరల్: మండలంలోని వేములపూడి అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ మేరీ సువార్త ఆధ్వర్యంలో మంగళవారం పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జెడ్పీటీసీ సుకల రమణమ్మ మాట్లాడుతూ, గర్భిణీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని, దీని వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.నూకాలమ్మ, ఎంపీటీసీ వెంకటేష్, బిపిసి వెంకటేష్, సూపర్‌వైజర్ రమణమ్మ, సత్యవతి, అంగన్వాడీ జీ.ఆశాజ్యోతి పాల్గొన్నారు.

బస్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన దొన్నుదొర

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:ప్రముఖ పర్యాటక ప్రాంతమైన అరకులోయ బస్సు కాంప్లెక్స్‌ను ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర మంగళవారం ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మానంద రెడ్డి, విశాఖ ఆర్ఎం అప్పలనాయుడు, పాడేరు డిపో మేనేజర్ ఉమామహేశ్వర రెడ్డిలతో కలిసి బస్సు కాంప్లెక్స్ ను సందర్శించి చర్చించారు. ముందుగా అరకులోయ బస్సు ను పరిశీలించి అక్కడ ప్రస్తుతం ఉన్న సదుపాయాలపై ఆరా తీశారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి -రావికమతం:ఆదివారం రాత్రి గర్నికం గ్రామంలో తిరుమల ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్నటువంటి రోడ్డుపై హత్యకు పాల్పడ్డ నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని అనకాపల్లి డిఎస్పి ఎం. శ్రావణి. తెలిపారు. రావికమతం పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, డబ్బులు వాటాలలో తేడా రావడంతో మేడివాడ గ్రామానికి చెందిన కొలిపాక పవన్ కుమార్‌ను హత్య చేశారన్నారు. కొత్తకోట సిఐ కోటేశ్వరరావు, కొత్తకోట, రోలుగుంట, రావికమతం ఎస్.ఐ లు ఒక బృందంగా ఏర్పడి ఈ కేసును దర్యాప్తు చేసి ఈ కేసులో ముందు నుండి అనుమానం ఉన్న వ్యక్తులైన వేపాడ నరేంద్ర కుమార్, అతని సహచరుల కోసం గాలింపు చర్యలు చేపట్టారన్నారు. ఈ మేరకు మేడివాడ పరిసర ప్రాంతాల్లో వేపాడ నరేంద్ర కుమారు, కేత దుర్గాప్రసాద్, అదే విధంగా ఒక మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా మృతుడు పవన్ కుమార్‌తో గతం నుండి గొడవలు ఉన్నట్లు మద్యం సేవించి ఘర్షణ పడిన్నట్లు విచారణలో తేలిందన్నారు. రావికమతం చెరకు కాటా వద్ద మధ్యాహ్నం మద్యం సేవించి అక్కడే తిని రాత్రి వరకు ఉన్నట్లు, ఈ క్రమంలోనే వేపాడ నరేంద్ర కుమార్ కి మృతుడుకి డబ్బులు విషయమై వాగ్వివాదం జరిగినట్లు తెలిపారు. నరేంద్ర కుమార్ బండి డ్రైవ్ చేస్తుండగా పవన్ కుమార్ ను నా డబ్బులు దొంగతనం చేసి ఎందుకు ఇవ్వడం లేదని నరేంద్ర కుమార్ గట్టిగా అడిగాడు. పవన్ కుమార్ తీయలేదని చెప్పినాడు. దీంతో వేపాడ నరేంద్ర కుమార్, పవన్ కుమారుని గర్నికం తిరుమల ఫంక్షన్ హాలు దగ్గరకు బండి టిప్పమని చెప్పి రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో ఘర్షణ పడి పక్కనే ఉన్న కాళీ మద్యం సీసాతో పవన్ కుమారు గొంతుపై పొడిచారన్నారు. దీంతో పవన్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు, హత్య చేస్తున్న సమయంలో మిగతా ఇద్దరు వ్యక్తులు కేత దుర్గాప్రసాద్, మైనర్ బాలుడు వేపాడ నరేంద్ర కుమార్‌కు ఇందుకు సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సిఐ కోటేశ్వరరావు, ఎస్ఐ రఘువర్మ పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శ్రావణి

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

అనకాపల్లిలో నిరసన చేపడుతున్న నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి:కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శంకరరావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజలపై బాదుడు కార్యక్రమం ప్రారంభించిందన్నారు. ఎప్పుడు లేని విధంగా ఒకేసారి రూ.50 గ్యాస్ ధర పెంచి ప్రజల నడ్డివిరిచిందని పేర్కొన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువులు, విద్యుత్ ఛార్జీలు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పుండు మీద కారం చల్లిన చందంగా మళ్లీ గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకం పై కూడా భారం పడుతుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి. లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనివాసరావు, అల్లు రాజు, నాయకులు జి.నాయనబాబు, కె.ఈశ్వరరావు, కె.తెల్లయ్యబాబు, నూకఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో ....

చీడికాడ:కేంద్ర ప్రభుత్వం తాజాగా గ్యాస్ సిలిండర్‌పై రూ.50, పెట్రోల్, డీజిల్ లీటర్‌పై రూ.2 పెంచడంపై చీడికాడలో సిఐటియు ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి దేముడునాయుడు మాట్లాడుతూ, ఇప్పటికే నిత్యావసర ధరల పెరుగుదలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలపై గ్యాస్ ధరలు పెంచడం సరికాదన్నారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ అధికారంలోకి రాకముందు గ్యాస్ రూ.450 వుంటే ఇప్పుడు తొమ్మిది వందలకు చేరుకుందన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతాయన్నారు.ప్రజలపై ఎనలేని ధరాభారం మోపడమే డబల్ ఇంజన్ సర్కార్ పాలనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కుంబోయిన కన్నబాబు, బొబ్బిది నాగరాజు, సన్ని బాబు, రాము, లవ కుమార్, దేవుడు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని నర్సీపట్నం కృష్ణబజారు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ, మధ్య తరగతి, సామాన్యులు ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్‌పై రూ.50, పెట్రోల్ పై రెండు రూపాయలు డీజిల్ పై రెండు రూపాయలు ధరలు పెంచిందన్నారు. రోజురోజుకీ ప్రజలపై బారాలు పెంచుకుంటూ రావడం దుర్మార్గమన్నారు. తక్షణమే పెంచిన ధరలు తగ్గించాలని లేకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమణ, చిదురులు పాల్గొన్నారు.

సీతమ్మధార : పెంచిన వంటగ్యాస్ ధర రూ.50లను వెంటనే తగ్గించాలని కోరుతూ సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం ఎదుట గ్యాస్‌బండలతో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు బొట్టా ఈశ్వరమ్మ మాట్లాడుతూ, ఇప్పటికే ధరలు, ఛార్జీల భారంతో అల్లాడుతున్న ప్రజలపై వంటగ్యాస్ భారం మోపడం దుర్మార్గమన్నారు. నిరసనలో సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, కంచరపాలెం జోన్ కమిటీ సభ్యులు యుఎస్ఎన్.రాజు, జి.అప్పలరాజు, మద్దిలపాలెం జోన్ కమిటీ సభ్యులు పి.వెంకటరావు, కె.కుమారి పాల్గొన్నారు.

సీతమ్మధార :పెట్రోల్, డీజిల్‌తోపాటు పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే వెనక్కు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి డిమాండ్ చేశారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తూ ప్రజలపై లేనిపోని భారాలను మోపుతూ ప్రజాకంటక పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ద్వారకా నగర్ జంక్షన్ వద్ద ఆటోడ్రైవర్లతో ధర్నా చేపట్టారు.కార్యక్రమంలో యు శివాజీ దేవుడు, ఈశ్వర్, రావి కృష్ణ, మురళి పాల్గొన్నారు.

సీతమ్మధారలో...

తగరపువలస : పెంచిన వంట గ్యాస్ భారాన్ని వెంటనే తగ్గించాలని సిపిఐ భీమిలి ఏరియా సమితి కార్యదర్శి కానూరు రాంబాబు, సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు డిమాండ్ చేశారు.

విశాఖ కలెక్టరేట్ : వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెంపును నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. గ్యాస్ బండ నెత్తిన పెట్టుకొని ప్రజలు మోయలేని భారంగా ఉందని, కట్టెల పొయ్యితో టీ చేస్తూ విన్నూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, ఎ.విమల, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

చీడికాడలో...

భద్రతా లోపాలతో ప్రమాదాలు

అప్పలనాయుడు మృతిపై సమగ్ర విచారణ

ప్రజల కోసం శాస్త్రవేత్తలు డిమాండ్

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి : పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో జరిగిన ప్రమాదంలో లాబ్‌టెక్నీషియన్ అప్పలనాయుడు మృతికి ర్యాంకీ నిర్లక్ష్యం, భద్రతా లోపాలే కారణమని ప్రజల కోసం శాస్త్రవేత్తలు డాక్టర్ కె.బాబూరావు, కె.వెంకటరెడ్డి, డి.రాంబాబు, అహ్మద్‌ఖాన్, ఎం.బాపూజీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ 5వ తేదీ రాత్రి సమయంలో ఇటిపికి వెళ్లే ద్రవ వ్యర్థాల గొట్టం నుంచి శాంపిల్ తీసే క్రమంలో విషవాయువులతో మరణించినట్లు తెలిపారు. 'పర్యవేక్షణ సంస్థలైన కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ ఉదాసీనత తోడవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇవి భద్రతా లోపాలను గుర్తించి సరిచేయించే బాధ్యత విస్మరించడంతో ప్రమాదాలు కొనసాగుతున్నాయి. పర్యావరణ, భద్రతా విషయాలకు సులభవ్యాపారం వర్తించ కూడదన్న అవగాహన పాలకులకు లేకపోవడం దౌర్భాగ్యం. సులభ వ్యాపారమన్నది అధికారుల ఉపేక్షకు ఆయుధంగా మారింది. నిర్లక్ష్య ధోరణి ప్రబలింది. అది కార్మికుల ప్రాణాలు బలిగొంటున్నది. కంపెనీల హ్రస్వ దృష్టికిది నిదర్శనం. పోయిన ప్రాణం తిరిగి రాదు. ఇచ్చే నష్టపరిహారం రూ.50 లక్షలలో 50వ వంతు ఖర్చుతో ప్రమాద రహితంగా శాంపిల్ తీసే ఏర్పాటు చేయవచ్చు'. అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

డిమాండ్స్

కనీస భద్రతా ప్రమాణాలు పాటించని ర్యాంకీపై కఠిన చర్యలు తీసుకోవాలి. కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ల బాధ్యతలను సమీక్షించాలి. భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలుచేయాలి. సులభ వ్యాపారం పేరుతో పర్యావరణ, భద్రతా విషయాలను విస్మరించకూడదు. పర్యావరణం, కార్మికుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. కార్మికుల భద్రతను నిర్లక్ష్యం చేసే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

ప్రజాశక్తి-కోటవురట్ల:విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలంటూ కొడవటిపూడి గ్రామంలో విద్యా కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావుతో పాటు ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్ కుమార్, పావని పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి సిఎం కృషి

ప్రజాశక్తి-చీడికాడ:రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి పీఠం అధిరోహించిన నాటినుండి రాష్ట్ర అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. చీడికాడ మండలంలో మంగళవారం అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన రిబ్బన్ కట్ చేసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చీడికాడ మండలంలో జి.కొత్తపల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్, సీసీ రోడ్స్, బైలపూడి, జైతవరం, లింగ భూపాల పట్నంలో సీసీ రోడ్స్‌కు శంకుస్థాపన చేశామన్నారు. ఖండివరం గ్రామంలో సీసీ రోడ్స్‌తో పాటు గోకులం షెడ్ నిర్మాణాలు, కోణం పంచాయతీ కొండ్ల కొత్తూరు, కోణం, గుడివాడ, గుంట్ల కొత్తూరు గ్రామాల్లో వాటర్ ట్యాంక్స్, సీసీ రోడ్స్ నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పలవెలమ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ పివిజి కుమార్, మాజీ జెడ్పిటిసి పి సత్యవతి, మండల అధికారులు, ఎంపీపీ జయమ్మ పాల్గొన్నారు.

ఏజెన్సీలో పవన్ విస్తృత పర్యటన

ఏజెన్సీలోని డుంబ్రిగుడ, అరకులోయ మండలాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండో రోజైన మంగళవారం పర్యటించారు. కురిడిలోని రచ్చబండలో గిరిజనుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సుంకరమెట్టలో ఉడెన్ బ్రిడ్జిని ప్రారంభించారు. కాఫీ తోటలను పరిశీలించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:

రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డుంబ్రిగుడ మండలం కురిడి గ్రామంలో మంగళవారం పర్యటించారు. ముందుగా ఆ గ్రామంలోని భ్రమరాంబ శివాలయంలో దర్శించి పూజలు నిర్వహించారు. గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అరకులోయ మండలంలో పర్యటించారు.

ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా అరకులోయ మండలం సుంకరమెట్ట కాఫీ ఎస్టేట్స్‌లో ఏర్పాటు చేసిన చెక్క వంతెనను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణశాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు సుంకరమెట్టలో రూ.19 లక్షల అంచనా వ్యయంతో కాఫీ తోటల మధ్య నిర్మించిన చెక్క వంతెనను పర్యాటకులకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. ముందుగా ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్ వి సుజయ కృష్ణ రంగారావుతో కలసి కాఫీ తోటల్లో మొక్కలు నాటారు. అనంతరం కాఫీ తోటల మధ్య ఆ వంతెనపై కెనోపీ వాక్ ప్రారంభించారు.ఉడెన్ బ్రిడ్జ్ పై నడుస్తూ కాఫీ తోటలను పరిశీలిస్తూ అటవీశాఖ నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.సిల్వర్ ఓక్ చెట్ల మధ్య వేసిన కాఫీ మొక్కలు, ఎత్తయిన మొక్కలపైకి పాకిన మిరియాల పంటల సాగుపై ఆరా తీశారు.ఆ ంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని తిలకించారు.ఈ సందర్భంగా అరకు డిలైట్ కాఫీ బ్రాండ్ ప్రోమోషన్ తో పాటు సుంకరమెట్ట ఎకో టూరిజం పోస్టర్లు, బ్రోచర్లను ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కజూరియా, విశాఖ రీజన్ ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ జ్యోతి తుల్లిమెల్లి, జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్,జెసి అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, సర్పంచ్ జి చిన్నబాబు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.

డిప్యూటీ సీఎంకు జెడ్‌పిటిసి గంగరాజు

అరకులోయ రూరల్:అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ, డుంబ్రిగూడ మండలాల్లో రెండు రోజులు పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ను అరకు రైల్వే అతిథిగృహంలో మంగళవారం అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు, రాష్ట్ర సర్పంచ్ ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు, ప్రజా ప్రతినిధుల బృందం కలిసి నిధులు కోసం అర్జీలు అందజేశారు. అనంతరం ఏజెన్సీ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై ప్రస్తావిస్తూ అరకులోయ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీలకు ప్రత్యేక స్కానింగ్ సెంటర్ లేక మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన గర్భిణీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రత్యేక స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతగిరి మండలంలో 25 సంవత్సరాల క్రితం వేసిన బీటీ రోడ్లు గతుకుల మయంగా మారాయని దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు.ఈ సందర్భంగా అనంతగిరి జెడ్పిటిసి డిసరి గంగరాజు మాట్లాడుతూ, అనంతగిరి మండలంలోని బొర్రా గేటువలస నుండి కోనాపురం మీదుగా కరాయిగుడ నుండి లోతేరు జంక్షన్ వరకు 12 కిలోమీటర్లు రోడ్డు పూర్తిగా దంసమై ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, టోకురు సర్పంచ్ కిల్లో మోస్య, గసభ సర్పంచ్ పాంగి సునీత, పద్మపురం సర్పంచ్ పెట్టెలి సుస్మిత, కొర్రాయి సర్పంచ్ పూజారి కొమ్ములు,బొండం సర్పంచ్ దురియ భాస్కరరావు, ఆదివాసి గిరిజన సంఘం నాయకుడు నరాజీ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కు సమస్యలు విన్నవిస్తున్న గంగరాజు, ప్రజాప్రతినిధులు